

# అందని మద్దతు ధర..
# ఆందోళనలో అన్నదాతలు

- సిండికేట్ గా మారి దోచుకుంటున్న మిల్లర్లు...
- దిగుమతుల పేరిట భారీ దోపిడీ
- కొరవడిగా అధికారుల పర్యవేక్షణ

2 లో

మిర్యాలగూడ, ప్రభాత వార్త: నాగార్జునసాగర్ ఆయకట్టు, ఆయకట్టేతర ప్రాంతాల్లో వరి సాగు చేస్తున్న రైతుల సన్న ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు సిండికేట్ గా మారి పచ్చ గింజ పేరుతో కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల గణాం కాల ప్రకారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత రబీ సీజన్ లో5.56 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టిన రైతులు అందులో 30శాతం సన్న రకం, 70 శాతం దొడ్డు రకం వడ్లను పండించారు.


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 05, ఏప్రిల్ 2026 16 పేజీలు






# స్త్రీనిధిలో భారీ కుంభకోణం

2లో

- రూ.49.66 లక్షలు గల్లంతు!
- మహిళా సంఘాల నిధులపై దోపిడీ..
- ఆడిట్‌లో బట్టబయలు!
- అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక దృష్టి
- సారించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్
- అక్రమార్కుల మెడకు ఉచ్చు బిగుస్తోంది..

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జిల్లా స్త్రీనిధి వ్యవస్థలో భారీ అక్రమాలు చోటు చేసుకున్నట్లు తాజా ఆడిట్ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. మహిళల ఆర్థిక అభివృద్ధికి కీలకంగా భావించే ఈ వ్యవస్థలో రిసోర్సింగ్ పర్సన్లు, కొందరు బాధ్యులు కలిసి లక్షల రూపాయల నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.**

ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం జిల్లాలో మొత్తం రూ.49.66 లక్షలు అక్రమంగా మళ్లించబడినట్లు గుర్తించారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఈ అక్రమాలు అధికంగా జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. మహిళా సంఘాల పేరుతో విడుదలైన నిధులను సభ్యులకు తెలియకుండా ఇతర ఖాతాలకు మళ్లించడం, నకిలీ బిల్లులు చూపించడం, రికార్డుల్లో తప్పుడు నమోదు చేయడం వంటి చర్యలు సాగినట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. కొందరు రిసోర్సింగ్ పర్సన్లు సంఘాల విశ్వాసాన్ని దుర్వినియోగం చేసి నిధులను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై బాధిత మహిళలు, సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్‌కు వరుసగా ఫిర్యాదులు అందజేశారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ నీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు

- 2.5 కోట్ల నిధులతో ముందస్తు ప్రణాళికలు
- నీటి ఎద్దడి నివారణ పై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ : భాస్కర్ రావు
- నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్న మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్

2లో



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జిల్లాలో రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు జిల్లా యంత్రాంగం దూకుడు చూపిస్తోంది. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి రూ.2.5 కోట్ల నిధులతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తూ, గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు వేగవంతం చేశారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు నిరంతరం పర్యవేక్షణ చేస్తుండగా, మిషన్ భగీరథ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కరుణాకర్ క్షేత్రస్థాయిలో అమలుపై దృష్టి సారిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 427 గ్రామపంచాయతీలు, వాటి పరిధిలోని 716 ఆవాసాలకు తాగునీటి సరఫరా కొనసాగుతున్నప్పటికీ, డిమాండ్‌కు సరిపడా నీరు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం అవసరం 88.76 ఎంఎల్డీగా ఉండగా ప్రస్తుతం కేవలం 53.96 ఎంఎల్డీ మాత్రమే సరఫరా అవుతోంది.



# పున: ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ఈ విద్యా సంవత్సరం వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు ప్రకటించారు. ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఎస్ ఏ2 పరీక్షలు ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్నాయి. పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14న ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 13న పరీక్షలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వము పాఠ్యపుస్తకాలముద్రణ ప్రారంభించింది. ముద్రించిన పుస్తకాలను ఆయా ప్రింటింగ్ ప్రెస్ ల నుండి జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారు. వేసవి సెలవులు అనంతరం జూన్ 12న పాఠశాలలను పున ప్రారంభించగానే పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. 202627 విద్యా సంవత్స రానికి సంబంధించి జిల్లాకు ఎన్ని పాఠ్యపుస్తకాలు అవసరము జిల్లా విద్యాశాఖ అధికారుల నుండి ప్రతిపాదనలను స్వీకరించి అందుకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారు.**

- జిల్లా కేంద్రాలకు చేరుతున్న పుస్తకాలు
- ప్రతిపాదనల మేరకు పుస్తకాలు సరఫరా
- యుడైస్ ఆధారంగా పుస్తకాల కేటాయింపు
- ఉచితంగా అందజేయనున్న పుస్తకాలు



2లో

# పున: ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు

## జిల్లా కేంద్రాలకు చేరుతున్న పుస్తకాలు
## ప్రతిపాదనల మేరకు పుస్తకాలు సరఫరా
## యుడైస్ ఆధారంగా పుస్తకాల కేటాయింపు
## ఉచితంగా అందజేయనున్న పుస్తకాలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** ఈ విద్యా సంవత్సరం వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు ప్రకటించారు. ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఎస్ ఏ2 పరీక్షలు ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్నాయి. పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14న ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 13న పరీక్షలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వము పాఠ్యపుస్తకాలముద్రణ ప్రారంభించింది. ముద్రించిన పుస్తకాలను ఆయా ప్రింటింగ్ ప్రెస్ ల నుండి జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారు. వేసవి సెలవులు అనంతరం జూన్ 12న పాఠశాలలను పున ప్రారంభించగానే పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాకు ఎన్ని పాఠ్యపుస్తకాలు అవసరము జిల్లా విద్యాశాఖ అధికారుల నుండి ప్రతిపాదనలను స్వీకరించి అందుకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారు. మార్చి 16 నుంచి ప్రింటింగ్ ప్రెస్ ల నుండి జిల్లా కేంద్రాలకు పాఠ్యపుస్తకాలను పంపిస్తున్నారు. మొదటి దశ పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రాలకు చేరుతున్నాయి. రెండు దశల్లో పార్టు 1, పార్ట్ 2 గా విభజించి పుస్తకాలను సరఫరా చేయనున్నారు. సకాలంలో పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేస్తేనే చదువుకు ఆటంకం కలగదు. పాఠ్యాంశాల్లో వెనక పడకుండా ఉండేందుకు పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పుస్తకాలను విద్యార్థుల చేతుల్లో ఉండేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ నెలాఖరు నాటికి పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రాలకు చేరేలా కృషి చేస్తున్నారు. ఆయా పాఠశాలల యు డైస్ ఆధారంగా పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు కేటాయించారు. ఈ నెలాఖరు నాటికి జిల్లా కేంద్రాలకు చేరిన అనంతరం అక్కడ నుంచి మండల కేంద్రాలకు సరఫరా చేస్తారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 4,46,640 పాఠ్యపుస్తకాలు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో 693 ప్రాథమిక పాఠశాలలు 78 ప్రాథమికోన్నత పాఠశాలలు 182 ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాల్సి ఉంటుంది. నల్గొండ జిల్లాలో 33 మండలాలు ఉన్నాయి. 5,61,240




పాఠ్యపుస్తకాలు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రాథమిక పాఠశాలలు 825 ప్రాథమికోన్నత పాఠశాలలు 120 ఉన్నత పాఠశాలలు 2,242 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వము నోటు పుస్తకాలను కూడా ఉచితంగా అందజేస్తుంది. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందజేస్తున్నా రు. యూనిఫామ్ కు సంబంధించి విద్యార్థుల వివరాలను సేకరించి సమ భావన సంఘాలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతలను అప్పగించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పున ప్రారంభం నాటికి యూనిఫామ్ కూడా అందజేయనున్నారు. జిల్లాల స్థాయిలో విద్యాశాఖ అధికారులు బిజీగా ఉన్నారు. ఒకవైపు పాఠ్య పుస్తకాలు, మరోవై పు యూనిఫామ్ కుట్టించడం, పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కార్యక్రమం తదితర పనుల్లో విద్యాశాఖ అధికారులు బిజీగా ఉన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు ఒకవైపు కొనసాగుతుండగా మరోవైపు జవాబు పత్రాల మూల్యాంకనం కూడా జిల్లా కేంద్రాల్లో ప్రారంభించారు. సకాలంలో ఫలితాలను ప్రకటించి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇనిస్టెంట్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా జవాబు పత్రాల మూల్యాంకనం యుద్ధ ప్రాతిపదికపై కొనసాగిస్తున్నారు. ఇంటర్మీడి యట్ వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తయింది. మరో వారం రోజుల్లో ఫలితాలు ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంటర్ బోర్డు అధికారులు ఫలితాల ప్రకటన పనుల బిజీలో ఉన్నారు. ఏప్రిల్ 10 వరకు ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నప్పటికీ సాధ్యపడుతుందా అనేది వేచి చూడాలి. ఇంటర్ విద్యార్థులకు కూడా పాఠ్యపుస్తకాలను జూనియర్ కాలేజీలు పున ప్రారంభించే నాటికి ఉచితంగా అందజేయనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరగడంతో పాటు హాజరు శాతం కూడా పెరగనుంది. ఏది ఏమైన ఎప్పటికీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసేందుకు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తయారు చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్

## నీటి ఎద్దడినివారణకు ప్రత్యామ్నాయ చర్యలు

మొదటిపేజీ తరువాయి

దీంతో దాదాపు 35 ఎంఎల్డీకి పైగా లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా హెచ్ఎండబ్ల్యూఎస్ పరిధిలోని 516 ఆవాసాలకు 59.90 ఎంఎల్డీ నీరు అవసరముండగా ప్రస్తుతం 27.87 ఎంఎల్డీ మాత్రమే సరఫరా అవుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. మండలాల వారీగా పరిశీలిస్తే ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి, పోచంపల్లి, వైటిడిఏ ప్రాంతాల్లో గణనీయమైన లోటు ఉంది. పోచంపల్లి మండలంలో అవసరానికి సగం కూడా నీరు అందకపోవడం, వైటిడిఏ పరిధిలో సగానికి తక్కువ సరఫరా జరుగుతుండటం గ్రామీణ ప్రాంతాల్లో సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. ఏకేబీఆర్, ఆగుమెంటేషన్ వంటి ప్రధాన వనరుల నుంచి కూడా పూర్తి స్థాయిలో సరఫరా జరగకపోవడం గమనార్హం. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధికారులు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం 350 చేతి పంపులు, 630 సింగిల్ ఫేజ్ బోరు మోటర్లు, 1782 త్రీఫేజ్ పీడబ్ల్యూఎస్ మోటర్లు, 35 ఓపెన్ వెల్స్ ద్వారా నీటి సరఫరా నిర్వహిస్తున్నారు. అదనంగా నీటి కొరత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 11 వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుని ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. ఆత్మకూరు మండలంలో అత్యధికంగా 5 బోర్లు, వలిగొండలో 2, చౌటుప్పల్‌లో 2, రాజపేట, నారాయణపురం మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున వినియోగంలోకి తీసుకువచ్చారు. ఫిబ్రవరి 1 నుంచి 20 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామాల వారీగా నీటి సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. గ్రిడ్, ఇంట్రా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు సమన్వయంతో పాడైన మోటర్ల మరమ్మతులు, లీకేజీల నివారణ, సరఫరా మార్గాల పర్యవేక్షణ, ట్యాంకుల శుభ్రపరిచే పనులు వేగవంతం చేశారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా కూడా నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మరోవైపు, భూగర్భజలాల స్థాయిలు పడిపోతుండటంతో బోర్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసుకోవడం, మోటర్ల నిరంతర పనితీరును పర్యవేక్షించడం, రోజువారీ నీటి సరఫరా షెడ్యూల్‌ను కట్టుదిట్టంగా అమలు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో నీటి వృథాను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. రాబోయే వేసవి నెలల్లో పరిస్థితి మరింత క్లిష్టం కావొచ్చని అంచనా వేస్తూ ముందస్తుగా చర్యలు చేపట్టడం ద్వారా నీటి ఎద్దడిని నియంత్రించగలమనే విశ్వాసం అధికారుల్లో వ్యక్తమవుతోంది. మండల స్థాయి అధికారులతో నిరంతర సమీక్షలు నిర్వహిస్తూ, ప్రతి గ్రామంలో నీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా కదులుతోంది. మొత్తంగా సరఫరా లోటు ఉన్నప్పటికీ, సమగ్ర ప్రణాళిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, అదనపు వనరుల వినియోగంతో నీటి ఎద్దడిని అధిగమించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరిగే కొద్దీ ఈ చర్యల ఫలితం ఎంతవరకు ఉంటుందన్నది కీలకంగా మారింది.

**నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు :** మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కరుణాకర్ జిల్లాలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం ముందుకెళ్లడం జరుగుతుందని మిషన్ భగీరథ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కరుణాకర్ తెలిపారు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 427 గ్రామపంచాయతీ తో పాటు దాని పరిధిలోని 716 ఆవాసాలకు నీటి సరఫరా జరుగుతుంది ప్రస్తుతం జిల్లాలో 350 చేత పంపులు ఉన్నాయన్నారు గ్రామాల్లోని ప్రజలకు నీటి సరఫరా చేయడానికి 630 సింగిల్ ఫేస్ బోరు మోటర్లు 17 82 త్రీఫేస్ పిడబ్ల్యూషన్ స్కీమ్ మోటర్లు 35 ఓపెన్ వెల్లను ఉపయోగించడం జరుగుతుందన్నారు ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న నీటి ఎద్దడిని పరిష్కరించడంలో భాగంగా 11 అద్దె వ్యవసాయ బోర్లను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఆత్మకూరు మండలంలో ఐదు ఒలిగొండ మండలంలో రెండు రాజపేట మండలంలో ఒకటి చౌటుప్పల్ మండలంలో రెండు నారాయణపురం మండలంలో ఒకటి చొప్పున అద్దె వ్యవసాయ బోరులను లీజుకు తీసుకొని ప్రజల కు నీటి ఎద్దడిని పరిష్కరించడం జరిగిందన్నారు ఫిబ్రవరి 1 నుంచి 20 వరకు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టి మండల స్థాయిలో గ్రిడ్డు ఇంట్రా ఏళ్లతో పాటు ఎండిఓ ఎంపీ ఓల పర్యవేక్షణలో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో నీటి ఎద్దడి తలెత్తకుండా 2.5 కోట్ల నిధుల బడ్జెట్ తో ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.

# స్త్రీనిధిలో భారీ కుంభకోణం..

మొదటిపేజీ తరువాయి

తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతుండగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు కూడా పూర్తి స్థాయిలో పరిశీలన చేపట్టారు. ప్రాథమిక ఆడిట్‌లోనే అనేక లోపాలు బయటపడటంతో అధికార వర్గాలు అప్రమత్తమయ్యాయి. నిధుల మళ్లింపులో ఉపయోగించిన విధానాలు, సంబంధిత అధికారుల పాత్ర, ఖాతాల నిర్వహణలో జరిగిన అక్రమాలు తదితర అంశాలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ప్రక్రియలో మరిన్ని అవకతవకలు బయటపడే అవకాశముందని సమాచారం. మెప్మా వ్యవస్థలోనే కొందరు బాధ్యులు ఈ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు వినిపించడంతో వ్యవస్థపై నమ్మకం దెబ్బతింది."ఇంటి దొంగలు" అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళా సంఘాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు దారి మళ్లించబడటం పట్ల సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అత్యంత సీరియస్ గా కదులుతున్న విచారణ..

జిల్లా యంత్రాంగం మాత్రం ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంది. దర్యాప్తు పూర్తయ్యాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, దుర్వినియోగమైన నిధులను తిరిగి వసూలు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశమూ ఉందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. ఇకపై ఇలాంటి అక్రమాలు జరగకుండా స్త్రీనిధి వ్యవస్థలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ఆడిట్ విధానాలను బలోపేతం చేయాలని ఉన్నతాధికారులు సూచించినట్లు సమాచారం.విచారణ కొనసాగుతున్న కొద్దీ మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముండగా, ఈ వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. మహిళా సంఘాలు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

### సోషియల్ ఆడిట్‌లో వెలుగులోకి అక్రమాలు ఇవే.....

జిల్లాలో స్త్రీ నిధి నిధుల పంపిణీలు అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. సోషల్ ఆడిట్ లో విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. మండలాల వారీగా పరిశీలించిన ఈ నివేదికలో రిసోర్సింగ్ పర్సన్స్, వీఓఏలు నిధులను దుర్వినియోగం చేసిన ఘటనలు స్పష్టంగా నమోదయ్యాయి. మొత్తం సుమారు రూ.49.66 లక్షల మేర అక్రమాలు గుర్తించగా, వాటిలో గణనీయమైన మొత్తం ఇప్పటికీ వసూలు కాలేదని రిపోర్ట్ వెల్లడించింది. ఆలేరు మండలంలో రూ.3.52 లక్షల దుర్వినియోగం గుర్తించబడింది. రామన్నపేట మండలంలో రూ.3.02 లక్షల అక్రమం నమోదై, అందులో కొంత మాత్రమే రికవరీ అయింది. యాదగిరిగుట్ట మండలంలో రూ.3.22 లక్షల అక్రమాలు నమోదు కాగా, చౌటుప్పల్ మండలంలో దేవలమ్మ నాగారం ప్రాంతంలో రూ.3.94 లక్షల మేర అవకతవకలు గుర్తించారు. రాజపేట మండలంలో రూ.4 లక్షల వరకు దుర్వినియోగం చోటుచేసుకుంది. వలిగొండ మండలంలో రెండు ప్రధాన కేసులు బయటపడ్డాయి. ఒకదాంట్లో రూ.5.84 లక్షలు, మరొకదాంట్లో రూ.2.50 లక్షల వరకు అక్రమాలు నమోదయ్యాయి. తుర్కపల్లి మండలంలో రూ.4.18 లక్షలు, ఆత్మకూర్ (ఎం) మండలంలో రూ.8.40 లక్షల వరకు నిధుల దుర్వినియోగం బయటపడింది. అలేరు మండలంలోని మరో కేసులో రూ.5 లక్షలు, యాదగిరిగుట్ట మండలంలో మరో కేసులో రూ.30 వేలు, వలిగొండ మండలంలో రూ.50 వేలు దుర్వినియోగం జరిగినట్లు రిపోర్ట్ చెబుతోంది.ఈ అన్ని కేసుల్లో గమనించదగ్గ అంశం ఏమిటంటే, చాలా చోట్ల రికవరీ కాలమ్ సున్నాగా ఉండటం. అంటే అక్రమాలు బయటపడినా, డబ్బు తిరిగి రాబట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సుమారు రూ.34 లక్షల పైగా ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. మహిళా సంఘాల పేరుతో వచ్చిన నిధులను బాధ్యత లేకుండా వినియోగించడం, అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

# అందని మద్దతు ధర....

మొదటిపేజీ తరువాయి

సన్న రకం దాన్యం కొనుగోళ్ల ప్రారంభ సమయంలో క్వింటాలుకు 2600 నుండి 2700 ధర పెట్టిన మిల్లర్లు కొద్ది కాలానికే సిండికేట్ గా మారి మహేంద్ర సెంట్లు,కే ఎల్ ఎన్ (50205) ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలు పెడుతూ క్వింటాకు రూ.2180 2300 మధ్య ధర మాత్రమే పెట్టి రైతులను నిలువుగా దోచుకుంటున్నారని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మూలిగే నక్కపై తాటి పండు పడ్డచందంగా ప్రతి లోడుకు 30 కిలోలను తరుగు పేరుతో తీస్తూ దిగుమతి రుసుము, హమాలి చార్జెస్, గుమస్తా రుసుము తదితర పేర్లతో ప్రతిలోడుకు 1500 నుండి 2000 వరకు అదనంగా వసూలు చేస్తూ అన్నదాత కష్టాన్ని జలగల్లా పిలుస్తున్నారన్నారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రతి రైస్ మిల్లు ఇదే తంతు కొనసాగుతుండగా వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ పోలీస్ శాఖల నిఘా కొరవడ డంతో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొన్ని రకాల సన్నిధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు నిరాకరించడంతో రైతులు దిక్కుతోచని కొట్టుమిట్టాడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎంతకోకంతకు ధాన్యాన్ని విక్రయించాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోయారు. దీనికి తోడు వేబ్రిడ్జ్ లో తూకాల తేడాతో రైతులకు నష్టం కలిగిస్తున్నప్పటికీ ఇప్పటివరకు తూనికలు కొలతల శాఖ అధికారుల తనిఖీలు లేకపోవడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దొడ్డు రకం కొనుగోళ్లపై ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో ఎక్కువ మొత్తము విస్తీర్ణంలో సాగుచేసిన కే ఎల్ ఎన్ రకం ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు నిరాకరించడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు జోక్యంతో మద్దతు ధర కంటే తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

## ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**

ఈనెల 6, 7 తేదీలలో నల్లగొండలో జరుగనున్న ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట స్వామి పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజానాట్య మండలి దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. కళ కల కోసం కాదు, కల ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకాన్ని పోరాట ఆయుధంగా మలచుకుని ప్రజల చైతన్యం కోసం నిరంతరం పాటగా, ఆటగా ముందుకు సాగుతోందని తెలిపారు. సినారె చెప్పినట్లుగా నీటికి చలనం ఉంటేనే వరద వస్తుంది, నిప్పుకు జ్వలనం ఉంటేనే మంట వస్తుంది అని ఉదహరిస్తూ, సమాజ పురోగతికి చైతన్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి నుండి సమాజం వరకు చైతన్యమే అభివృద్ధికి ప్రధాన సాధనమని అన్నారు. 82 ఏళ్లుగా ప్రజా జీవితంలో విడదీయరాని భాగంగా కొనసాగుతున్న ప్రజానాట్యమండలి, ప్రజా శ్రామిక వర్గాల నుండి పుట్టిన



జానపద కళలను కాపాడుతూ ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో గ్రామీణ కళలు, మానవ సంబంధాలు, కుటుంబ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కలిగిన నల్లగొండలో ఏప్రిల్ 6, 7 తేదీలలో జిల్లా 8వ మహాసభలు, సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో అభ్యుదయవాదులు, మేధావులు, కళాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షుడు మేడి లింగస్వామి, మేడి సునీత, మేడి రాణి, వేడి గోపమ్మ, భద్రము, ఐలమ్మ పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామి దేవాలయ నూతన కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నారాయణ మధుసూదన్ గుప్తా, గౌరవాధ్యక్షుడిగా గుప్తా రవీందర్ రెడ్డి, ప్రధాన అర్చకులుగా ఏలేశ్వరం అమరేష్ శర్మ, ఉపాధ్యక్షులుగా చింతకింది తిరుమలయ్య, ఏర్పుల మల్లేశ్వరి, మర్రి తిరుమల్ రెడ్డి, కార్యదర్శిగా నీలకంఠం నరేష్, కోశాధికారిగా నారాయణ రమేష్, డైరెక్టర్లుగా ఏర్పు లక్ష్మమ్మ, పొట్లపల్లి వెంకటేశం, గుజ్జరి యాదగిరి, కుర్రు సత్తయ్య, ఏదుల్ల లక్ష్మి, మోర రాములు, గుండెబోయిన నరసింహ, ఏర్పుల శ్రీలత, చింతకింది లింగయ్య, మైల సత్తయ్య, తోటకూరి మారయ్య, కుర్రు ఈదయ్య, ఈరటి యాదయ్య, తెల్సూరి అంజయ్య, ఊట్కూరి నరసింహ, నల్లవెల్లి బుచ్చమ్మ, ఏర్పుల లక్ష్మమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పెద్దలు, భక్తులు కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నూతన కమిటీ దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి సిగ్గుచేటు

### కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్



**కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త,** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ తీవ్రంగా ఖండించారు. శనివారం అయిన కట్టంగూర్ లో ఒక ప్రకటన విడుదల చేస్తూ ముమ్మాటికీ ఇది సీఎం ఆదేశాలతో జరిగిన దాడి అని అన్నారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని బలరామ్ విమర్శించారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ఆయన అడిగారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ.. గూండా రాజ్యం అమలు చేస్తారా ఆయన అన్నారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారని బలరామ్ అన్నారు. మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదని, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటం అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని బలరామ్ డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## సీఐడీ కార్యాలయం ముట్టడి నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 04**

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సీఐడీ హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, మల్గ బాలకృష్ణ, కొత్త నరసింహ, పనసం వెంకటయ్య, మహేశ్వరం సతీష్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. యువజన నాయకులు బోయపల్లి సాయి భాస్కర్, నవీన్ (సర్పంచ్, మాజీ సర్పంచ్)లను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా వారు ఖండించారు.



## నైపుణ్యాలు గల వారికి విశ్వవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు : వి సి



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 04**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, మరియు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ నాలెడ్జ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు 700 కు పైగా అభ్యర్థులు హాజరైనట్లు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా హరీష్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ నైపుణ్యాలు గల అభ్యర్థులకు విశ్వవ్యాప్తంగా అవకాశాలు ఉన్నట్లు ఆయన అన్నారు. జాబ్ మేళాలో 700కు పైగా అభ్యర్థులు హాజరైనట్లు, వందకు పైగా అభ్యర్థులు అర్హత సాధించినట్లు డా హరీష్ కుమార్ తెలిపారు. అనంతరం అర్హత సాధించిన అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, టాస్క్ ప్రతినిధులు ప్రదీప్ రెడ్డి, జిల్లా బాధ్యులు భాస్కర్, ఎం జి యు అధికారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జూలూరు గ్రామ శివారులో శుక్రవారం రాత్రి లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం హయత్ నగర్ కు చెందిన ఎండి అబ్దుల్ రెజా(22) జెసిబి డ్రైవర్ గా పని చేస్తూ తన మిత్రుడితో కలిసి శుక్రవారం సాయంత్రం 7:15 నిమిషాల సమయంలో జూలూరు సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా గుర్తుతెలియని లారీ డ్రైవర్ అజాగ్రత్తతో అతివేగంతో ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి, వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే మరణించినట్లుగా తెలిపారు, సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతి చెందిన అక్క సుమయాన నాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలియజేశారు.

## అనాధ" యువతి పెళ్లికి ఆర్థిక సాయం చేసిన కిషన్ నాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 04, ప్రభాత వార్త :**



దేవరకొండ మండలంలోని పర్ష తండాకు చెందిన అనాధ యువతి నేనావత్ సోనీ వివాహ ఖర్చులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ శనివారం రూ.50 వేల ఆర్థిక సహాయంతో పాటు, పట్టుచీరను కానుకగా అందజేశారు. తల్లిదండ్రుల మృతితో అనాధగా మారిన యువతి సోనీ ఆర్థిక ఇబ్బందులలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న కిషన్ నాయక్ స్పందించి సాయం చేశారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు. రమావత్ రవి, రమేష్ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**శాలిగౌరారం, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి సహాయనిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దండ అశోక్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలంలోని భైరవునిబండ గ్రామానికి చెందిన ఎలకంటి పుష్పమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వద్ద సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 60వేలు విలువైన చెక్కును మంజూరు చేయించారు. ఈచెక్కును ఆయన లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు శనివారం అందజేసి మాట్లాడారు. ఆర్థిక పరిస్థితులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోలేని ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం భరోసా అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరిగె శంభయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పడాల శంకరయ్య, శివాలయ చైర్మన్ దండ యాదగిరి రెడ్డి, యూత్ గ్రామశాఖ అధ్యక్షుడు వాడపల్లి రాజు, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు ఈదులకంటి శంకర్, వార్డు సభ్యులు లక్ష్మణాచారి, దండ విద్యాసాగర్ రెడ్డి, రాంబాబు, జాని, అప్పారెడ్డి, వాడపల్లి జాని, దండ మహేందర్ రెడ్డి, ఈలకంటి నారాయణ రెడ్డి, వాడపల్లి సైదులు, పడాల యాదయ్య, వల్లదుల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# నడిగూడెం ను నియోజకవర్గంగా ప్రకటించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

:కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా నడిగూడెం మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలని విద్యార్థి నాయకుడు బెల్లంకొండ నవీన్ డిమాండ్ చేశాడు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డీలిమిటేషన్ విధానం శుభపరిణామం అని పేర్కొన్నారు. అదేవిధంగా, చారిత్రక ప్రాధాన్యత కలిగిన నడిగూడెం కోటకు సరైన గుర్తింపు లభించకపోవడం బాధాకరమని తెలిపారు. ఆనాటి నడిగూడెం రాజా నాయని వెంకట రంగారావు ఆస్థానంలో పనిచేసిన పింగళి వెంకయ్య భారత జాతీయ కాంగ్రెస్ సభలో నడిగూడెం కోట నుంచే జాతీయ జెండా రూపకల్పన చేసి సమర్పించిన విషయం గర్వకారణమని గుర్తుచేశారు. అనంతరం జెండాలో కొన్ని మార్పులు చేర్పులు చేసిన తర్వాత జాతీయ జెండాగా రూపుదిద్దుకుంది అన్నారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న నడిగూడెం మండలానికి ఇప్పటివరకు తగిన ప్రాధాన్యత దక్కకపోవడం విచారకరమని అన్నారు. ఈ నేపథ్యంలో నడిగూడెం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు తన డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. నడిగూడెం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటిస్తే, భారతదేశానికి జాతీయ జెండా అందించిన ఈ ప్రాంతానికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు.

## పార్క్ సదుపాయాలు అందుబాటు లోకి తెస్తాం...



**. కోదాడ, మార్చి 4, ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో గల పార్కులో అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం అధికారులతో కలిసి పార్కు ను ఆమె పరిశీలించారు. పార్కులో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులకు ఆదేశించి పనులు పర్యవేక్షించి మాట్లాడారు. పార్క్ నిర్వహణ కు ఇద్దరు కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. గతం లో లక్షల రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన పార్క్ ఈ దుస్థితి కి చేరడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. కాగా స్పందించిన చైర్మన్ పార్క్ లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు . స్థానిక వార్డు ఆఫీసర్ పార్క్ పర్య వేక్షణ చేయాలన్నారు. మునిసిపల్ బడ్జెట్ కేటాయించి పిల్లలు ఆటలు ఆడే పరి కరాలు, ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ ప్రసాద్, మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి , నాయకులు ఖాజా పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.

**కోదాడ, మార్చి 4, ప్రభాతవార్త :**

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఒక విద్యార్థిని ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. కళాశాల యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన మైన కళాశాలలో ఇంజనీరింగ్ నాలుగవ సంవత్సరము చదువుతున్నట్లు తెలిపారు. మైన శుక్రవారం తమ ఇంటి నుండి కళాశాలకు వచ్చిందని సాయంత్రం కళాశాల భవనం నాలుగవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యా ప్రయత్నం చేసినట్లు తెలిపారు. సంఘటన గమనించిన సహవిద్యార్థులు, కళాశాల సిబ్బంది బాధితురాలుని వెంటనే స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమించి వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని వైద్యశాలకు తరలించినట్లు తెలి పారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తమకు తెలియ రాలేదన్నారు. సంఘ టన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించ డంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టడం జరిగింది.



## అక్రమంగా నిల్వచేసిన బెరైటీస్ స్టోన్ పట్టివేత

**అనంతగిరి ఏప్రిల్ 04 ప్రభాత వార్త:**

అక్రమంగా నిల్వచేసిన బెరైటీస్ స్టోన్ను సీజ్ చేసినట్లు తహసిల్దార్ హిమబిందు తెలిపారు. తాసిల్దార్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని మొగలాయికోట గ్రామ శివారులో అక్రమంగా లారీ లోడ్ బెరైటీస్ స్టోన్ను నిల్వ చేసినట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ఐ వెంకటనగేష్ తోపాటు జిపిఓ నరేష్ పంచునామ నిర్వహించి స్టోన్ సీజ్ చేసి కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ అధికారులకు సమాచారం అందించామని పూర్తి స్థాయిలో విచారించి స్టోన్ను నిల్వచేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హిమబిందు అన్నారు.

## బాలల చట్టాలపై అవగాహన



**కోదాడ టౌన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

బాలల చట్టాలపై అవగాహనను కల్పించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని బాలల పరిరక్షణ మహిళ శిశు సంక్షేమ శాఖ సూర్యపేట జిల్లా అధికారి జి విద్యాసాగర్ తెలిపారు శనివారం పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. బడి ఈడు పిల్లలు బడిలోని ఉండాలని పనిలో కాదని ఆయన తెలిపారు. బాల కార్మికుల సమాచారం తెలిసినట్లయితే ఉపాధ్యాయులకు చెప్పడం ద్వారా వారికి చట్టపలమైన చర్యలు తీసుకొని వారిని విద్యా పాఠశాలలో చేర్పించి విద్యను అందించనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా బాల్య వివాహాల బాలలపై లైంగిక వేధింపులు చోటు చేసుకున్నప్పుడు తీసుకోవాల్సిన పద్ధతులను విద్యార్థులకు వివరించారు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ్డ బాలల చట్టం పరిరక్షణ హెల్ప్ లైన్ 100,108,1098 కు ఫోన్ చేసి తగిన సహాయం పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా మానవ అభ్యుదయ అధ్యయన సంస్థ నిర్వాహకులు ఆచార్య రమేష్ గురుజీ పాల్గొని విద్యలో ఏకాగ్రత జ్ఞాపక శక్తి చదువులపై శ్రద్ధ సృజనాత్మక శక్తి పెరిగే ఆలోచన విధానం వివరించారు ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి న్ షరీఫ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవత్వాన్నిచాటుకున్న కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి

**మునగాల ,ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**



ప్రజాసేవలో ముందు ఉండటంతో పాటు మానవత్వాన్ని కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ చాటుకున్నారు. వివరాల్లోకెళ్తే శుక్రవారం రాత్రి విజయవాడ నుండి హైదరాబాద్ వైపుకు వాటర్ బాటిల్ ల లోడుతో వెళ్తున్న మినీ ట్రాలీ వాహనం మునగాల మండలం ముకుందాపురం గ్రామం వద్ద ఒకసారిగా వెనక టైరు పగిలి పోవడంతో ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. అటుగా వెళుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సంఘటన స్థలంలో ఆగి సహాయ చర్యలు చేపట్టారు. ప్రమాదంలో డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అతనికి ధైర్యం చెప్పారు. మహిళా చైర్మన్ అయినప్పటికీ రాత్రి వేళలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయటం పట్ల స్థానికులు వాహనదారులు చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ ల ను అభినందించారు.




## వార్డు సభ్యులకు శిక్షణ

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**

మండలంలోని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఈ నెల 6 నుంచి 10 వరకు స్థానికంగా ఇవ్వనున్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. ఐదు రోజులపాటు శిక్షణ నడిగూడెం రైతు వేదికలో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణకు వచ్చే వార్డు సభ్యులు ఆధార్ కార్డు పాస్ ఫోటో ఒకటి తీసుకుని హాజరు కావాలన్నారు.

## నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఒకవైపు గ్రామపంచాయతీ పాలకవర్గాలు మరోవైపు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పనిచేయని మంచినీటి బోర్ల మరమ్మతులు చేపడుతున్నారు. శనివారం మండల కేంద్రమైన నడిగూడెంలో బ్రహ్మంగారి గుడి వద్ద మంచినీటి బోరు మరమ్మత్తు పనులు నిర్వహించారు. సర్పంచ్ దున్న శ్రీనివాస్, వార్డు సభ్యులు దగ్గరుండి బోర్ మరమ్మతులు జరిపించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో భూగర్భ నీటిమట్టం తగ్గుతుంది. ఉన్న బోర్లు సరిపోయే పరిస్థితి కనిపించడం లేదు. కొత్త బోర్ల నిర్మాణానికి నిధులు లేకపోవడంతో పనిచేయని బోర్లను గుర్తించి మరమ్మతులు చేస్తున్నారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలలో పాలకవర్గాలు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. మిషన్ భగీరథ నీరు కూడా సక్రమంగా సరఫరా అయ్యేలా చూస్తున్నారు. ఎక్కడ పైప్ లైన్లు లీకేజీ అవ్వకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఒకవేళ ఆయనప్పటికీ అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు జరిపిస్తున్నారు. రానున్న రెండు మాసాలు ప్రజలు ఎలాంటి తాగునీటి సమస్యతో ఇబ్బంది పడకుండా సక్రమ నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నారు.

## పనులను పరిశీలించిన అధికారులు

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో వేసవికాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చేపడుతున్న చేతి పంపుల మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచినీటి కొరకు ప్రజల ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట ప్రత్యేక పైప్లైన్లు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేసేందుకు ప్రత్యేక నిధుల కేటాయించాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ఈ ఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శి, యలక ఉమారాణి, వార్డు సభ్యులు షేక్ నాజాయా రియాజ్, మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న ,గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, సుభాని, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యదర్శిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

:మండలంలోని రామాపురం పంచాయతీ కార్యదర్శి గా నామ నరసింహారావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. జాతీయ కబడ్డీ క్రీడాకారుడు అయిన ఆయన స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాన్ని సాధించారు. క్రీడారంగంలో ఆయన చేసిన కృషికి ఫలితం దక్కింది. ఉద్యోగం సాధించిన నరసింహారావును పలువురు క్రీడాకారులు అధికారులు అభినందించారు. అందర్నీ కలుపుకుపోతూ గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.




## సమ్మర్ యాక్షన్ ప్లాన్ నీటి ఎద్దడినివారణకు ప్రత్యామ్నాయ చర్యలు

**2.5 కోట్ల నిధులతో ముందస్తు ప్రణాళికలు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:

జిల్లాలో రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు జిల్లా యంత్రాంగం దూకుడు చూపిస్తోంది. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి రూ.2.5 కోట్ల నిధులతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తూ, గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు వేగవంతం చేశారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు నిరంతరం పర్యవేక్షణ చేస్తుండగా, మిషన్ భగీరథ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కరుణాకర్ క్షేత్రస్థాయిలో అమలుపై దృష్టి సారిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా 427 గ్రామపంచాయతీలు, వాటి పరిధిలోని 716 ఆవాసాలకు తాగునీటి సరఫరా కొనసాగుతున్నప్పటికీ, డిమాండ్‌కు సరిపడా నీరు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం అవసరం 88.76 ఎంఎల్డీగా ఉండగా ప్రస్తుతం కేవలం 53.96 ఎంఎల్డీ మాత్రమే సరఫరా అవుతోంది. దీంతో దాదాపు 35 ఎంఎల్డీకి పైగా లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా హెచ్ఎండబ్ల్యూఎస్ పరిధిలోని 516 ఆవాసాలకు 59.90 ఎంఎల్డీ నీరు అవసరముండగా ప్రస్తుతం 27.87 ఎంఎల్డీ మాత్రమే సరఫరా అవుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.మండలాల వారీగా పరిశీలిస్తే ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి, పోచంపల్లి, వైటిడిఏ ప్రాంతాల్లో గణనీయమైన లోటు ఉంది. పోచంపల్లి మండలంలో అవసరానికి సగం కూడా నీరు అందకపోవడం, వైటిడిఏ పరిధిలో సగానికి తక్కువ సరఫరా జరుగుతుండటం గ్రామీణ ప్రాంతాల్లో సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. ఏకేబీఆర్, ఆగుమెంటేషన్ వంటి ప్రధాన వనరుల నుంచి కూడా పూర్తి స్థాయిలో సరఫరా జరగకపోవడం గమనార్హం నీటి సరఫరా షెడ్యూల్‌ను కట్టుదిట్టంగా అమలు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో నీటి వృథాను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిజిల్లా యంత్రాంగం అప్రమత్తంగా కదులుతోంది.మొత్తంగా సరఫరా లోటు ఉన్నప్పటికీ, సమగ్ర ప్రణాళిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, అదనపు వనరుల వినియోగంతో నీటి ఎద్దడిని అధిగమించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరిగే కొద్దీ ఈ చర్యల ఫలితం ఎంతవరకు ఉంటుందన్నది కీలకంగా మారింది.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వెంటనే అమలు చేయాలి

**జాజిరెడ్డిగూడెం ఏప్రిల్ 04 (ప్రభాత వార్త):**

భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12,000 అందిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని మల్లు స్వరాజ్యం స్మారక భవన్‌లో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ, పాత విధానంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, మార్చి నుంచి ఆగస్టు వరకు సమ్మర్ అలవెన్స్ అమలు చేయాలని, 50 ఏళ్లు నిండిన వ్యవసాయ



కార్మికులకు రూ.7,000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి పనుల వద్ద తాగునీరు, మెడికల్ కిట్, టెంట్ వంటి సౌకర్యాలు కల్పించాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు చెన్నబోయిన వీరయ్య అధ్యక్షత వహించగా, జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి, శిగ శ్రీను, సంపతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కార్యదర్శి జాకీర్ ను సస్పెండ్ చేయడం బాధాకరం

**బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

బీబీనగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జాకీర్ ను సస్పెండ్ చేయడం బాధాకరమని సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. బీబీనగర్ పట్టణ కేంద్రంలో సుమారు 20 వేలకు పైగా జనాభా కలిగి ఉన్నారని కేవలం 21 మంది గ్రామపంచాయతీ సిబ్బందితో అన్ని పనులు నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. గ్రామంలో తక్కువ మంది సిబ్బందితో ఎక్కువ పనులు చేస్తూ ఉంటారని, సిబ్బంది కొరతపై ప్రజలు అధికారులు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని తెలిపారు. జాతీయ రహదారి రోడ్ల పారిశుధ్యం సరిగా చేయడం లేదని కారణంతో గ్రామపంచాయతీ కార్యదర్శి ని సస్పెండ్ చేయడం బాధాకరమని, అధికారుల నిర్ణయం పై పునర్ సమీక్షి ంచి న్యాయం చేయాలని కోరారు.

## బాబోయ్ దోమలు

**నెలకోసారి కూడా శుభ్రం చేయని వైనం**

**దోమల నిలయాలు మారిన డ్రైనేజీ కాలువలు**

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**( పరకాల ప్రభాతవార్త )**

పరకాల పట్టణంలో మురుగు నీటి కాలువల నిర్వహణ అత్యంతం దారుణంగా ఉంది . కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి, ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోతున్నది. కొన్నిచోట్ల కనీసం నెలకు ఒకసారి కూడా కాలువల్లో పూడిక తీయడంలేదు. దీంతో దోమల వృద్ధి కేంద్రాలుగా మారాయి. చీకటిపడితే చాలు ప్రజలపై స్వైరవిహారం చేస్తున్నాయి. పట్టణంలో ప్రధాన రహదారుల నుంచి చిన్నపాటి వీధుల వరకు, ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అన్న తేడా లేకుండా అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొంది.పరకాల పట్టణంలో సుమారు అరలక్ష మందికిపైగా జనం నివసిస్తున్నారు. పట్టణంలో 12 వేలకుపైగా నివాస గృహాలు వున్నాయి. పురపాలక సంఘం పారిశుద్ధ్య విభాగంలో సిబ్బంది కొరత కారణంగా పారిశుధ్య పనులను పూర్తిస్థాయిలో నిర్వహించడంలేదు. వీధుల్లో చెత్తాచెదారాన్ని రోజూ తొలగిస్తు న్నప్పటికీ, మురుగునీటి కాలువలను శుభ్రం చేయడంలేదు. ఓపెన్ కాలువలు కావడంతో చెత్తాచె దారం.. ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పేరుకుపోతున్నాయి. ఈ కారణాల వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పోనీ దోమల నియంత్రణకు మందులు ఏమైనా పిచికారీ చేస్తారా అంటే.. అదీ మొక్కుబడి తంతే! దీంతో దోమల కాటు నుంచి ప్రజలే తమను తాము కాపాడుకోవాల్సి వస్తున్నది. ప్రతి ఇంటిలో ఏదో ఒక పరికరం (ఆల్‌అవుట్ వగైరా) వుండాల్సిందే. లేకపోతే దోమలకాటుకు గురై జ్వరాలబారిన పడక తప్పదు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్న బాధ్యత ప్రతి ఒక్కరిది.

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 4 ప్రభాతవార్త.** .



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్న బాధ్యత ప్రతి ఒక్కరిది. సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్. .ఆత్మకూర్ యం మండల కేంద్రంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఇంటిపై ఉందని వారికి సమస్యలు ఏమి వచ్చిన గ్రామప ంచాయతీ సిబ్బంది ముందు ఉండి పనిచేస్తారని సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ హామీ ఇచ్చారు.. యువతను భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని ధూమపానం, మద్యపానం డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల వంటి చేడు అలవాట్లను దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆత్మకూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు యువత ముందుండి పనిచేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిమున్న మల్లయ్య యాదవ్

**నూతనకల్... ఏప్రిల్04 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అక్రమంగా చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రం లో ప్రభుత్వం పై పెరుగుతున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ పెద్దల ఆలోచన ప్రకారమే ఇలాంటి అరాచకాలు చేస్తున్నారని. అన్నారుఇలాంటి అరాచకాలు రాష్టం లో మరెక్కడా జరగకుండా ఉండాలంటే పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఎన్ని అరాచకాలు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత పోగొట్టుకోలేరని అన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించండి.

**త్రిపురారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:.**



మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పాఠశాల ప్రిన్సిపల్ మల్లికంటి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో కనీసమౌలిక వసతులతో పాటు లోతట్టు ప్రాంతమైన ఆవరణలో మట్టి పోయించడం, విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసేందుకు షెడ్డు ఏర్పాటు చేసేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పాఠశాలను సందర్శించి పాఠశాలలో సమస్యలు పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజినీకాంత్, వెంకటేశ్వర్లు, నవీన్ కుమార్, రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

## బీఆర్ఎస్ లో చేరిన లోకదాస్ ఉప్పలయ్య

**బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోకదాస్ ఉప్పలయ్య శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పట్టణానికి చెందిన లోకదాస్ ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి , బీబీనగర్ మండల్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, మండల నాయకులు పిట్టల అశోక్ , వార్డ్ సభ్యులు దేవరుప్పల పృథ్వీరాజ్,ఆకుల సాయికుమార్,ఎలిమినేటి శంకర్ రెడ్డి, పంజాల మహేష్ గౌడ్, బోయిని కృష్ణ,దేవరకొండ శ్రీనివాస్, దొంతి రెడ్డి శ్రీనివాస్, రహీంఖాన్ గూడ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కాటమయ్య గౌడ్,మర్రి వెంకటేష్,మర్రి శ్రీకాంత్,సతీష్ గౌడ్, పొట్ట సున్నం ఎల్లస్వామి, గోరుకంటి శివకుమార్, పెరబోయిన నరేష్ యాదవ్, టంటం గణేష్,గడ్డం శేషాద్రి. తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



భువనగిరి సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తంగళ్ళప ల్లి శ్రీవాణి రవి కుమార్ ని సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సన్మానకార్యక్రమం లో కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పచ్చల జగన్,పిట్టల బల్ రాజు, డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గున్నారు.

# శివన్నగూడెం-లక్ష్మణపురం రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేయాలి

**మర్రిగూడ,ఎప్రిల్4,ప్రభాతవార్త:**

శ్రీశైలం ఎడమగట్టు కాలువద్వారా డిండి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు,తాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న లక్ష్మణపురం,శివన్నగూడెం రిజర్వాయర్లు నత్తనడకన సాగుతున్నాయని,వాటి ద్వారా నీటి సరఫరాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున విమర్శించారు.శనివారం సిపిఎం మర్రిగూడ మండల కమిటీ సమావేశం నీలకంఠం రాముల అధ్యక్షతన మర్రిగూడ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గత పాలకులు రిజర్వాయర్లు నిర్మించినప్పటికీ,వాటికి నీరు అందించేందుకు అవసరమైన కాలువలు,నీటి కేటాయింపులు,డీపీఆర్ ఆమోదంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిరక్ష్యం,మోసం ప్రదర్శిస్తోందని విమర్శించారు.మునుగోడు



ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉండి,అనేక మంది వికలాంగులుగా మారడమే కాకుండా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నప్పటికీ,ప్రభుత్వం సమస్య పరిష్కారంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని,ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతంచేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలని,ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల్లో కనీస కూలీరేట్లు అమలు చేయడం లేదని,మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు గిట్టుబాటు కావడం లేదని తెలిపారు.వేసవికాలంలో అదనపు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏప్రిల్,మే నెలల్లో గ్రామ గ్రామాన ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేపడతామని తెలిపారు.రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.మునుగోడు ఎమ్మెల్యే ఎన్నికల హామీలకే పరిమితమై,వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.ప్రజల తోకలిసి ప్రభుత్వంపై పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి,మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు,దామెర లక్ష్మి,పగిళ్ల రామచంద్రం,గడగోటి వెంకటేష్

## రన్‌ఫర్ జీసస్

**కొండమల్లేపల్లి,ఎప్రిల్4,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారుల వెంట వివిధ చర్చీల పాస్టర్స్ వందలాదిమంది క్రైస్తవ సోదరులు,యువత రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి దైవజనులు సునీల్ కుమార్ మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం యేసు ప్రభువు ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని,ప్రేమ ,కరుణ, భావాలతో మెలగాలని సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు.ప్రజలందరూ శాంతియు



తంగా జీవితం గడపాలని మోసం,అబద్ధాలు,అక్రమాలు అన్యాయాల నుండి దూరంగా ఉండాలని పరులకు సేవ చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలని యేసు ప్రభువు సూచించిన పద్ధతులల్లో జీవనం గడపాలని అన్నారు.యేసు క్రీస్తు ప్రభువుద్వారా శాంతి సమాధానం కలగాలని దేశ ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని దేవుని ప్రార్థించామన్నారు. దేశంలో యువత పెడద్రోవ పడకుండా మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు.సకాలంలో వర్షాలు బాగా పడి,పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని యేసు ప్రభువును ప్రార్థించామన్నారు.క్రైస్తవ సోదరులందరూ సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా ఉండాలన్నారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగు వారిని కూడా ప్రేమించమని క్రీస్తు బోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ దేవకుమార్, షాలెం రాజు,జకారియా, ఎలీషా,ఇమ్మానుయేల్, ాెవెల్, షావుల్, అండుగుల ప్రవీణ్, సంఘ సభ్యులు,క్రైస్తవ సోదరులు, యువత, తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**మర్రిగూడ,ఎప్రిల్4,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంజూరైన సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు పంపిణి చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వివిధ గ్రామాలకు చెందిన 75మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 30,13,000 రూపాయలు మంజూరు అయ్యాయి.ఈ చెక్కులను మండల కాంగ్రెస్అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేకల జగన్ మోహన్‌రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు,మాజీ జడ్పీటీసీలు,మాజీ మార్కెట్ చైర్మన్‌లు,మాజీ వైస్ చైర్మన్‌లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు,మార్కెట్ చైర్మన్‌లు,మార్కెట్ వైస్ చైర్మన్‌లు,మార్కెట్ డైరెక్టర్‌లు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డ్ మెంబర్స్, మండలం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు,కాంగ్రెస్‌పార్టీ గ్రామ,మండలం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఆలేరు, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**



ఆలేరు-పెంబర్తి రైల్వే స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం విషాద ఘటన చోటుచేసుకుంది. మధ్యాహ్నం సుమారు 2:35 గంటల సమయంలో కిలోమీటర్ నెంబర్ 263/2022 వద్ద డౌన్ లైన్‌పై గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, సుమారు 5055 సంవత్సరాల వయస్సు గల ఈ వ్యక్తిని గోల్కొండ ఎక్స్‌ప్రెస్ 17202 ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు చామనచాయ రంగులో ఉండి, ఎత్తు సుమారు 5 అడుగులు 6 అంగుళాలు. తెలుపునీలం గీతల ఫుల్ షర్టు ధరించి ఉన్నాడు. నలుపుతెలుపు గడ్డం, తల వెంట్రుకలు కలిగి ఉండగా, కుడి వైపు ఛాతిపై పుట్టుమచ్చ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై భువనగిరి జిఆర్పి ఇన్‌చార్జ్ జే. కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు 9848222169 నంబర్‌ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**తుర్కపల్లి ,ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు క్యాంపు కార్యాలయం మీద చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిలో పోటీ పడాలని, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడి చేయడం సరికాదన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి శ్రీశైలం, నాయకులు రాజేష్ నాయక్ కనకరాజు, కల్లూరి శ్రీనాథ్, బబ్బురి వెంకటేష్ ,షాదుల్లా, బాలరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు



**మోటకొండూర్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ లు అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి వైద్య శిబిరాలు సద్విని చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. అనంతరం వైద్య అధికారి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించిన సులభతర చికిత్సకు అవకాశం ఉండునని, మందులు వాడి,ప్రాణ అపాయానికి దూరం గా ఉండవచ్చు అని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన బి.పి, షుగర్, టిబి, వంటి వ్యాధుల పై పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 80 మందికి మందుల ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగాల నికిత మహేష్, వార్డు సభ్యులు జూకంటి మధు,వైద్య సిబ్బంది నరసింహ, శ్రీనివాస్, సుభాషిని,యాకయ్య, జ్యోతి,నరేష్,ఉమేష్ ,ఆశా కార్యకర్తలు, జ్యోతి,మహాలక్ష్మి ఐలమ్మ,కవిత,మమతా,పద్మ,ప్రమీల, పంచాయతీ సెక్రటరీ సంతోష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు ఒకచోట.. నిర్మాణం మరో చోట .....

## ఇష్టరాజ్యంగా సిసి రోడ్ల నిర్మాణం....

**చింతపల్లి,ఎప్రిల్4,ప్రభాతవార్త:**



గృహాలు ఉండి ప్రజలు నివసించే ప్రాంతాల్లో రోడ్డు వేయకుండా,ఎవరికీ ఉపయోగం లేని ప్రాంతాల్లో రూ.లక్షలు ఖర్చుచేసి సీసీ రహదారులను నిర్మించినట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిమెట్ల విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని రాయనిగూడెం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాల అనుమతులు ఒక చోట తీసుకుని,క్షేత్రస్థాయిలో మరో చోట నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వులు లెక్కచేయకుండా సదరు కాంట్రాక్టర్ అనుమతులు వున్నచోట కాకుండా మరోచోట సిసిరోడ్డు నిర్మాణాలు చేపట్టడం సబబు కాదన్నారు.గ్రామంలో ఆంజనేయస్వామి గుడి నుండి వాటర్ ట్యాంక్ వరకు ఎన్ఆర్జిఎస్ నిధులు 5లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి అనుమతి రాగా,గ్రామ పంచాయతీ తీర్మానం కూడా చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వఉత్తర్వులను, గ్రామపంచాయతీ తీర్మానాన్ని లెక్కచేయకుండా సదరు కాంట్రాక్టర్ తనకు అనుకూలమైన చోట ఇంటి నిర్మాణాలు లేనిచోట సిసి రోడ్డులు వేయడం జరిగిందన్నారు.ఇట్టి విషయం ఇంజనీరింగ్ ఏఈకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఉన్నతధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వం అనుమతి ఇచ్చినచోట మాత్రమే సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## తుమ్మల నియామకం పట్ల హర్షం

**మోటకొండూర్, మార్చి 04, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తుమ్మల మురళీధర్ రెడ్డిని నియమించి నందుకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి వర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు , యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ నాయ కత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పట్టుదలతో విద్యనభ్యసిస్తే సాధ్యం కానిది లేదు

## మల్లారం సర్పంచ్ పెద్ది నాగమణిమల్లేష్ గౌడ్



**కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త,** విద్యార్థులు కష్టపడి విద్యనభ్యసిస్తే సాధించ లేనిది అంటూ ఏది లేదని మండలంలోని మల్లారం సర్పంచ్ పెద్ది నాగమణిమల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మల్లారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష లో సీట్లు సాధించిన విద్యార్థినిలు దాసరి జస్మిక, దండెంపల్లి లక్ష్మీ ప్రసన్న లను సర్పంచ్ మెమెంటో, శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఇంతటి అంకిత భావం ఉన్న ఉపాధ్యాయులు దొరకడం మన ఊరి అదృష్టం అనీ, మన పాఠశాలలో 5 తరగతి గదులు ఏర్పాటు చేస్తున్నామని, దృఢ సంకల్పంతో కృషి చేస్తే ఎంత పెద్ద లక్ష్యాన్నైనా సాధించవచ్చు అనీ, పాఠశాల అభివృద్ధికి అన్ని రకాలుగా గ్రామ పంచాయతీ సహకారం ఉంటుందని, ఇలాగే పట్టుదలతో కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించి మన గ్రామానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. మల్లారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు సమ్మెటి తిరుమలేష్ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దండెంపల్లి జగదీష్ గౌడ్, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ అబ్బగోని శైలజ, వార్డు సభ్యులు దాసరి లింగయ్య, దాసరి సంజయ్ కుమార్, సి.ఆర్.పి. పోలగోని రవికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

# మట్టి నమూనా పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలి : సర్పంచ్

కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త,



మట్టిపరీక్ష (సాయిల్ టెస్టింగ్) కోసం మట్టి నమూనాలు ఇవ్వాలనే ఆసక్తి ఉన్న రైతులు మట్టి నమూనాలను ఒక అర కేజీ అంత ప్యాకింగ్ చేసి భూమి పాసుబుక్కు జిరాక్స్ పై సెల్ నెంబర్ రాసి కట్టంగూర్ రైతు వేదిక లో అందజేయాలని మండలంలోని పందెనపల్లి సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన 15 మంది రైతులు మాత్రమే అవకాశం ఉందని, కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సర్పంచ్ రైతులకు సూచించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త,



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివ ప్రసాద్ పద్మ దంపతులు( శివ జనరల్ స్టోర్ )సహకారంతో శివప్రసాద్ తండ్రి గుడిపాటి పాండరి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని కట్టంగూర్ లోని సర్వీస్ రోడ్ వెంబడి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్ ప్రారంభించి మాట్లాడారు. చలి వేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ట్రెజరర్ పోగుల రాములు, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు మంగ దుడ్ల శ్రీనివాస్, చిట్టిప్రోలు మురళి, ఐతగోని లక్ష్మి నారాయణ, ఐతగోని సతీష్, జెల్లా అశోక్ పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**నకిరేకల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** నకిరేకల్ పట్టణంలోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆలయ ప్రాంగణం లో శనివారం నిర్వహించారు. ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా కందాల సత్తిరెడ్డి, పాలకవర్గం సభ్యులుగా పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కందాల సత్తిరెడ్డి, డైరెక్టర్లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం చైర్మన్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈకార్య క్రమంలో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో అన్నదానం మహాదానం

## మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్



**కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త,** అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహాదానమని కట్టంగూరు మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో శనివారం పి.ఎం.జె.ఎఫ్. లయన్ డాక్టర్ కోడె సతీష్ కుమార్ డాక్టర్ సుచరిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్ వాణి దంపతుల సహకారంతో కట్టంగూర్ లోని ఈదులూర్ రోడ్డులో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు, రిక్షా కార్మికులకు ప్రజలకు సుమారు 250 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములు గౌడ్, సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, చిట్టిప్రోలు మురళి, ఐతగోని లక్ష్మీనారాయణ, ఐతగోని సతీష్, జెల్లా అశోక్ తదితరులు ఉన్నారు.

# ఐకెపి కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

## రైతు సంఘం మహిళా కన్వీనర్ కందాల ప్రమీల



**కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త,** ఐకెపి కేంద్రాలలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహిళా కన్వీనర్ కందాల ప్రమీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె మండలంలోని ముత్యాలమ్మ గూడెంలో గల ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకెపి సెంటర్లో రైతులకు తార్పాళ్ళు, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇబ్బందికరంగా ఉన్న యూరియా యాప్ ను ప్రభుత్వం వెంటనే తొలగించి కావలసిన యూరియా రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ రైతు సంఘం మండల కార్యదర్శి పెంజర్ల కృష్ణ, ముత్యాలమ్మగూడెం మాజీ సర్పంచ్ వనం అంజయ్య, గోగిరెడ్డి సందీప్ రెడ్డి, గాదనబోయిన లింగస్వామి, ముత్తయ్య, కట్ట యాదయ్య రైతులు పాల్గొన్నారు.




# వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ

చిట్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త




వేసవి కాలంలో తీవ్రమైన ఎండ తాకిడిని దృష్టిలో ఉంచుకుని వీధి వ్యాపారులకు ఉపశమనం కలిగించేలా లైన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు యాదవ్ ముఖ్య అతిధి గా పాల్గొని వ్యాపారులకు గొడుగులను అందజేశారు. క్లబ్ జిల్లా జిఎంటి కోఆర్డినేటర్ ఎం జే ఎఫ్ లయన్ గుడిపూడి వెంకటేశ్వరరావు సహకారంతో గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహా గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పందిరి రమేష్, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, పెందోట రవింద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన విప్ వేముల వీరేశం

చిట్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన కోళ్ళు నాగరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, కోనేటి ఎల్లయ్య, కుక్కల మోహన్, నాయకులు పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, బొబ్బల రాంరెడ్డి, దేశపాక రాజేష్, బెల్లితే సత్యనారాయణ, బూరుగు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చిట్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర శాఖ హైదరాబాదులోని సిఐడి ప్రధాన కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి కౌన్సిలర్ నిమ్మనుగోటి శ్రీనివాస్, నాయకులు ఆగు అశోక్ యాదవ్, బొలుగురు సైదులు, ఆవుల ఆనంద్, దగ్గుల సైదులు, మాసంపల్లి వెంకన్న, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శాంతి ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలి

### ఏఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.ఎల్

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి ఉద్యమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఏఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.ఎల్ పిలుపునిచ్చారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంస్థ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం పట్టణం లోని పి ఆర్ టి యు భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కే.వి.ఎల్. హాజరై మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెరుగు తున్న యుద్ధ వాతావరణం మానవాళికి తీవ్ర ముప్పుగా మారుతోందన్నారు. యుద్ధాల వల్ల సాధారణ ప్రజలే అత్యధికంగా నష్ట పోతున్నారని, దేశాల మధ్య శాంతి, సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ వలసాధిపత్య ధోరణి ప్రపంచ శాంతికి ప్రమాదంగా మారిందని ఆయన అన్నారు. ఈ రెండు దేశాల దుందుడుకు విధానాలు ప్రపంచాన్ని కల్లోలంలోకి నెట్టుతున్నాయని, ఇది కేవలం సంఘర్షణ మాత్రమే కాదని, ఒక మారణహోమంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట ఇరాక్ 2003 తరువాత వెనిజులా, ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా ఆధిపత్య వైఖరితో దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. వనరుల కోసం ప్రారంభమైన ఈ యుద్ధాలు ఇప్పుడు నూతన వలసవాద భావజాలంతో నడిచే జాత్యహంకార దాడులుగా మారాయని, వారి లక్ష్యం ఆధిపత్యం తప్ప మరొకటి కాదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ, ప్రజల్లో శాంతి చైతన్యం పెంపొందించేందుకు. ఈనెల 7న నల్లగొండలో ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. యుద్ధాల




ప్రభావంతో పెట్రోల్, గ్యాస్ మాత్రమే కాకుండా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సాధారణ ప్రజల రోజువారీ జీవితం దుర్భరంగా మారుతోందన్నారు. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల ప్రభావంతో దెబ్బతిన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరో ఆర్థిక మాంద్యం ముంగిట్లో ఉందని తెలిపారు. సీనియర్ నాయకుడు మల్లేపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ.. యుద్ధానికి వ్యతిరేకంగా ఈనెల 7న నల్లగొండలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అనంతుల శంకరయ్య, కట్ట వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్ రెడ్డి, పశాల శౌరయ్య, కోమటిరెడ్డి ప్రద్యుమ్న రెడ్డి, ముండ్ల ముత్యాలు, షరీఫుద్దీన్, పాణెం వెంకట్రావు, ఉప్పునూతల యాదగిరి, కర్నాటి వెంకటేష్, చలం పాండురంగారావు, గుండా లింగారెడ్డి, నిమ్మల భీమర్జున్ రెడ్డి, పి. బ్రహ్మచారి, తెలగమల్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆర్డీవో " ఆకస్మిక " తనిఖీలు

దేవరకొండ, ఏప్రిల్ 04,ప్రభాత వార్త :



దేవరకొండ స్థానిక ప్రభుత్వ హాస్పటల్ లో శనివారం ఆర్డీవో రమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేసారు. హాస్పిటల్ ఏరియా మొత్తం సందర్శించి అక్కడి రోగులతో మాట్లాడి, వసతుల గురించి అడిగి తెలుకున్నారు. సంబందిత వైద్యులతో ఆసుపత్రిలో నాణ్యమైన చికిత్స అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్యం అందించాలని, హాస్పటల్ సమయ పట్టికను కచ్చితంగా అనుసరించాలని, బాధతో హాస్పిటల్ కి వచ్చిన రోగులతో సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని తెలిపారు. అదేవిధంగా హాస్పటల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచాలని, అటెండెన్స్ రిజిస్టర్, రికార్డులను పరిశీలించి హాస్పిటల్ కి సంబంధించిన రికార్డులన్నీ పక్కాగా అందుబాటులో ఉంచాలని సంబందిత వైద్యాధి కారులను ఆదేశించినారు.

# తాటికోల్ ప్రజలకు " కలలు"గానే మిగిలిపోయిన " పల్లె దవాఖాన"

### శంకుస్థాపనలకు మాత్రమే పరిమితమైన "పల్లె దవాఖాన" ఎన్నిసార్లు శంకుస్థాపనలు జరిగిన ప్రజలకు అందుబాటులోకి రాని వైద్య సేవలు.

**దేవరకొండ,ఏప్రిల్ 04,ప్రభాత వార్త :** తాటికోల్ గ్రామానికి మంజూరైన ప్రభుత్వ పల్లె దవాఖాన నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ స్థల పరిశీలన చేసి శంకుస్థాపన నిర్వహించారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పనులు ముందుకు సాగలేదు. తరువాత నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో మరోసారి శంకుస్థాపన జరిగింది. కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, అధికార పార్టీలోని కొంతమంది స్థానిక నాయకుల అడ్డంకుల కారణంగా పనులు మళ్లీ నిలిచిపోయినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న తాటికోల్ గ్రామ ప్రజలకు ఇప్పటికీ పల్లె దవాఖాన సేవలు కలలుగానే మిగిలిపోయాయి. ముఖ్యంగా పేదలు, వృద్ధులు, చిన్నపిల్లల వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అన్ని అడ్డంకులను తొలగించి ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలోనైనా ఈ సమస్యని పరిష్కరించి దవాఖాన నిర్మాణా పనులు మొదలుపెట్టి ప్రజలు కలలుగంటున్న ఖిపల్లె దవా ఖానఖి ను అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై "దాడి"ని ఖండించిన బిల్యా నాయక్

దేవరకొండ, ఏప్రిల్ 04, ప్రభాత వార్త :



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన ఘటనలో కార్యాలయంలో ఫర్నిచర్లు , కిటికీలు ధ్వంసం అయినట్టు తెలిపారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలం తోనే ఈ అరాచకం జరిగిందని, దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, గుండాల పాలన నడుస్తుందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుల పై దాడులు జరుగుతుంటే పోలీసులు మోనంగా ఉండటం సరికాదన్నారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిల్యా నాయక్ డిమాండ్ చేశారు.

# ప్రశ్నించే గొంతులను "హౌస్ అరెస్టు"లతో బంధిస్తున్నారు

### సిఐడి విచారణ పేరుతో "వేధిస్తు"న్న కాంగ్రెస్ ప్రభుత్వం. రమావత్ రవీంద్ర కుమార్.

**దేవరకొండ, ఏప్రిల్ 04,ప్రభాత వార్త :** సీఐడీ కార్యాలయం ముట్టడి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ని శనివారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఐడీ విచారణ పేరుతో వేదిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ఇంకా ఎన్ని రోజులు ఈ అరాచక పాలన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా



విఫలం అయిందని అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఖి420ఖి హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసిందని తెలిపారు. అభివృద్ధి మరిచి అరెస్టుల పేరుతో ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**దేవరకొండ,ఏప్రిల్ 04, ప్రభాత వార్త :** దేవరకొండ కోర్టు ప్రాంగణంలో దేవరకొండ బార్ అసోసియేషన్, బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షిదారులు దాహం తీర్చుకోటానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో చెట్లను నాటి, బార్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కే.అనిత , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్ హరీష్ బాబు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ, డిఎస్పి శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సన్నాయిల ఉమా మహేశ్వర్, వనం జగదీశ్వర్, సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, నెమ్మికంటి రమాశంకర్, ఎండి శౌకత్అలీ, న్యాయవాదులు, బిఎస్ఎన్ఎల్ అధికారి శివకుమార్, సిబ్బంది, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం. వీరబాబు, ఆర్. గిరిధర్, సూపర్డెంట్ సరిత తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం

నల్గొండ టౌన్ ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. స్థానిక



నాగార్జున ప్రభుత్వ కళాశాలలో భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎన్ ఎస్ ఎస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భారత రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ ఒక ధృవతార అని, ఆయన జీవితం భావి తరాలకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. కేంద్ర మంత్రిగా, ఉపప్రధానిగా దేశాభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని, ముఖ్యంగా హరిత విప్లవం ద్వారా దేశ ఆహార భద్రతలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని గుర్తుచేశారు. సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డా. డి. మునిస్వామి, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యక్షులు డా. ఆదే మల్లేశం, ప్రభుత్వ పాలనాశాస్త్ర విభాగం అధ్యక్షులు ఎన్. కోటయ్య, అధ్యాపకులు డా. అనిల్ బొజ్జ, దినేష్, సావిత్రి, టి. శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సహకారం

**బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని, రానున్న రోజుల్లో మరింత మంది పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన గండు గణేష్ తల్లిదండ్రులు గండు లక్ష్మి ృ నరసింహ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సర్పంచ్ సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇంటికల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప



సర్పంచ్ సిలివేరు కవితా మహేష్ వార్డు సభ్యులు తొర్రునూరి రవి గౌడ్, అంబటి చంద్రయ్య, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంబటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల విగ్రహాల వద్దా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భువనగిరి పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం,అంబేద్కర్ విగ్రహం వద్ద సానిటేషన్, అంబేద్కర్ విగ్రహానికి స్టీల్ గ్రిల్స్ నిర్వహించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించాలని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లకు వినతి పత్రం అందజేశారు.వినతి ప్రతిపత్రం అందజేసిన వారిలో పోత్నాక్ ప్రమోద్ కుమార్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు,9వ వార్డ్ కౌన్సిలర్ బొంతల నర్సింగరావు,బండారు రవివర్ధన్,దకురి ప్రకాష్, సురుపంగా శివలింగం,



కర్తల శ్రీనివాస్,బర్రె కర్ణకర్,కుతడి సురేష్, ఇటుకల దేవేందర్, నాగరం శంకర్,బండారు శివశంకర్ ,గోపే బాబు, మంద శివ,బసాని మహేందర్, బాణోత్ భాస్కర్ నాయక్, బుగ్గ సాయి పాల్గొన్నారు.

## మొరిపిరాల గ్రామంలో అక్షర ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం

**. ఆత్మకూరు ఎం ఏప్రిల్ 4 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం మండలంలో మొరిపిరాల గ్రామంలో అంగన్వాడి సెంటర్ల చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి గర్భిణీ మహిళలకు తల్లులకు ఆరోగ్యలక్ష్మి ృ పౌష్టిక ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్య పాల్గొని ప్రతి చిన్నారికి చిన్న వయసు రాగానే అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని పిల్లల విద్యార్థి దశకు వెళ్లే ముందు ప్లే స్కూల్ ద్వారా విద్య విపసించడానికి మానసికంగా సిద్ధం చేస్తారని అన్నారు .ప్రతి గర్భిణీ మహిళ చిన్నపిల్లల తల్లుల వారి అంగన్వాడి సెంటర్లో ఆరోగ్య లక్ష్మి ృ క్రింద ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక



ఆహారాన్ని స్వీకరించి జన్మించే శిశువులకు జన్మనిచ్చిన పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి. ఈ సందర్భంగా పిల్లలు పరుపుష్టంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బూడిద గౌరమ్మ స్థానిక పాఠశాల సైన్స్ టీచర్ సౌమ్య, ఆయా పుట్టల కృష్ణవేణి, గర్భిణీ మహిళలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ పిఎన్జి గ్యాస్ సరఫరా వేగం పెంచండి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో పిఎన్జి (పైప్డ్ నేచురల్ గ్యాస్) అమలు పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పిఎన్జి పైపులైన్ నిర్మాణం ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగాలని, పనుల్లో నిర్లక్ష ్యం సహించబోదని హెచ్చరించారు.గృహ వినియోగదారులకు త్వరితగతిన పిఎన్జి సరఫరా అందించాలంటే పనుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పైపులైన్ వేసే సమయంలో రోడ్ల తవ్వకాల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.పనులు ఆలస్యమవడానికి ప్రధాన కారణం శాఖల మధ్య సమన్వయం లోపమని గుర్తుచేస్తూ, అన్ని విభాగాలు ఒకే దిశలో పనిచేస్తేనే లక్ష్యాలు సాధ్యమవుతాయని తెలిపారు.



పురోగతిని నిరంతరం సమీక్షి స్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన అదనపు కలెక్టర్, కాంట్రాక్టర్లు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను సమర్థవంతంగా నిర్వహించి, పిఎన్జి సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ,జిల్లా పౌర సరఫరాల అధికారి రోజా రాణి ,తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు

## సుద్దాల లో మెగా హెల్త్ క్యాంప్

**గుండాల ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

మండలంలోని సుద్దాల గ్రామంలో శనివారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉద్దేశించిన ఈ శిబిరంలో సుమారు 130 మంది గ్రామస్తులు సేవలు పొందారు. ఆరోగ్య పరీక్షల్లో భాగంగా 24 మంది రక్త పరీక్షలు చేయించుకోగా, దాదాపు 40 రక్త నమూనాలను సేకరించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేకంగా బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది మందులు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డమీది మహోదయ, ఉప సర్పంచ్ కాసం నగేష్, వార్డ్ సభ్యులు, పంచాయత్ సెక్రటరీ బుర్ర మధు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను వినియోగించుకున్నారు.ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరిని మండల వైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ అభినందించారు.






## కెసిఆర్ ఆఫీస్ పై దాడి హేయమైన చర్య

**మోత్కూర్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

గజ్వేల్ లోని కెసిఆర్ ఆఫీస్ పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం పిరికిపంద చర్య అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం వారు మోత్కూర్లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బి ఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక కార్యాలయాలపై దాడి చేయడం పిరికిపందలు చేసే పని అ ని ప్రజలకు సమాధానం చెప్పలేక దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి సమంజసం కాదని అన్నారు. ప్రజల తీపిను గౌరవించి ఓపికతో కార్యకర్తలు ఉంటే చేతగానితనంగా భావించడం మూర్ఖత్వం అని అన్నారు. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామెల్ అసెంబ్లీలో మాట్లాడుతూ కత్తులతో కోలాటం ఆడుతామని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. దమ్ముంటే రాజీనామా చేసి తుంగతుర్తిలో గెలవాలని సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. నేటికీ రైతుబంధు ఈయలేదని పెన్షన్ల పెంపు లేదని, వీటికి సమాధానం చెప్పని కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పూనుకుంటున్నారని అన్నారు

## ప్రభుత్వ విప్ వీరేశంను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**రామన్నపేట ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

ఇటీవల ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను రామన్నపేట కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వేముల వీరేశంకు ప్రభుత్వ విప్‌గా నియామకం కావడం గర్వకారణమని, ఆయన నాయకత్వంలో ప్రజలకు మరింత సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వ విప్ వీరేశం హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, నీర్నేముల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, ఉపసర్పంచ్ మోటె రమేష్,సాల్వేరు అశోక్, ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్, కొమ్ము రామస్వామి, అబ్దుల్ వహీద్, కోట సుధాకర్, అన్వర్ గొలుసుల ప్రసాద్, ఊట్కూరి శ్రీను, గొరిగె శేఖర్, గంగాపురం శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ సాయి కృప డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశం

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల సెమినార్ హాల్లో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు డిగ్రీతో నిలిపివేయకుండా ఉన్నత విద్యను అభ్యసించి బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ కోర్సులు చేసి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ నిర్వహించి ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే లక్ష ్యంగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ బాబా, కళాశాల బృందం శ్రవణ్ రెడ్డి, మహేందర్, మోయిన్, వీరయ్య, మరిపల్లి రాజు, సుమలత, శ్యాం కుమార్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు

# అందని మద్దతు ధర ఆందోళనలో అన్నదాతలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 4. ప్రభాత వార్త:**

నాగార్జునసాగర్ ఆయకట్టు,ఆయకట్టేతర ప్రాంతాల్లో వరి సాగు చేస్తున్న రైతుల సన్న ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు సిండికేట్ గా మారి పచ్చ గింజ పేరుతో కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల గణాం కాల ప్రకారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత రబీ సీజన్ లో5.56 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టిన రైతులు అందులో 30శాతం సన్న రకం,70 శాతం దొడ్డు రకం వడ్లను పండించారు. సన్న రకం దాన్యం కొనుగోళ్ల ప్రారంభ సమయంలో క్వింటాలుకు 2600 నుండి 2700 ధర పెట్టిన మిల్లర్లు కొద్ది కాలానికే సిండికేట్ గా మారి మహేంద్ర సెంట్లు,కే ఎల్ ఎన్ (50205) ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలు పెడుతూ క్వింటాకు రూ.2180 2300 మధ్య ధర మాత్రమే పెట్టి రైతులను నిలువుగా దోచుకుంటున్నారని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మూలిగే నక్కపై తాటి పండు పడ్డచందంగా ప్రతి లోడుకు 30 కిలోలను తరుగు పేరుతో తీస్తూ దిగుమతి రుసుము, హమాలి చార్జెస్, గుమస్తా రుసుము తదితర పేర్లతో ప్రతిలోడుకు 1500 నుండి 2000 వరకు అదనంగా వసూలు చేస్తూ అన్నదాత కష్టాన్ని జలగల్లా పిలుస్తున్నారన్నారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రతి రైస్ మిల్లు ఇదే తంతు కొనసాగుతుండగా వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ పోలీస్ శాఖల నిఘా కొరవడ డంతో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.



కొన్ని రకాల సన్నిధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు నిరాకరించడంతో రైతులు దిక్కుతోచని కొట్టుమిట్టాడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎంతకోకంతకు ధాన్యాన్ని విక్రయించాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోయారు. దీనికి తోడు వేబ్రిడ్జ్ లో తూకాల తేడాతో రైతులకు నష్టం కలిగిస్తున్నప్పటికీ ఇప్పటివరకు తూనికలు కొలతల శాఖ అధికారుల తనిఖీలు లేకపోవడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దొడ్డు రకం కొనుగోళ్లపై ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో ఎక్కువ మొత్తము విస్తీర్ణంలో సాగుచేసిన కే ఎల్ ఎన్ రకం ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు నిరాకరించడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు జోక్యంతో మద్దతు ధర కంటే తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 4. ప్రభాతవార్త:.**

మిల్లర్ల సిండికేట్ కు చెక్ పెట్టేందుకు రైతులకు కనీస మద్దతు ధర అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఏఎంసీ మాజీ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గ పరిధిలోని పాలు రైస్ మిల్లులను సందర్శించి రైతులకు అందుతున్న ధాన్యం ధరతో పాటు రైతులు మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం ఆయన స్థానికంగా మాట్లాడుతూ సరిహద్దు చెక్ పోస్ట్ లు లేకపోవడంతో ఆంధ్ర ప్రాంతం నుండి ధాన్యం రావడంతో మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారి కనీస మద్దతు ధర కంటే తక్కువగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. గత ఏడాది యాసంగి బోనస్ ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదని, వాటిని వెంటనే విడుదల చేస్తూ ఐకెపి, పాక్స్ ల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి మిల్లర్ల దోపిడీని నియంత్రించి రైతులకు తగు న్యాయం చేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే తో పాటు వివిధ శాఖల అధికారులతో బృందాలుగా ఏర్పాటు చేసి రైతులకు పెట్టుబడి వ్యయం



పెరిగినందున క్వింటాకు..3000 రూపాయల ధర వచ్చేలా చూడాలన్నారు. ఆయన వెంట బారాస మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, సర్పంచులు ప్రసాద్, సాగర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు జక్కల నాగేశ్వరరావు, మధుసూదన్, వెంకన్న తదితరులున్నారు.

## అక్రమ అరెస్ట్ లు చేయడం సరికాదు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



మూసినది ప్రక్షాళనకై కాంగ్రెస్ తీరును ఎండగడుతూ శనివారం బీ ఆర్ ఎస్ నాయకుల ర్యాలీ ని అడ్డుకొని ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని బీ ఆర్ ఎస్ నాయకులు అన్నారు. శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా బీ ఆర్ ఎస్ పార్టీ చేపట్టిన అవగాహన ర్యాలిలను నిరసిస్తూ ముందస్తు అరెస్ట్ లను ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో 37,5,16 వార్డుల కౌన్సిలర్లు పెద్ది శ్రీనివాస్ గౌడ్, లావూరి సుధాకర్, జన్నపాల కిరణ్,6,21,20,38 వార్డుల బీ ఆర్ఎస్ ఇంచార్జ్ లు భూక్య రాంబాబు, పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్, కందగట్ల అశోక్, బల్లెం అయోధ్య, బల్లెం శివారం తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరం

**ఏర్పాటు.మాడుగులపల్లి, ఏప్రిల్ 04ప్రభాతవార్త**

మండలంలోని, కుక్కడం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు, ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేయనున్నట్లు,సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్ తెలిపారు.కళ్లు ఎర్ర బారుట, దగ్గరి చూపు, దూరపు చూపు, కళ్లు లాగడం వంటి సమస్యలపై, ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించి, అద్దాలు ఇవ్వడం జరుగుతుందని, గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు.

## ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాల ఏర్పాటు

## కౌన్సిలర్ అడావత్ అశోక్ నాయక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని 6 వార్డు ఇందిరమ్మ కాలనీ లే అవుట్ 2 అగ్రిగోల్డ్ కాలనీలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను స్థానిక కౌన్సిలర్ ఆడావత్ అశోక్ నాయక్ ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా అశోక్ ఇచ్చిన హామీ మేరకు వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చిలుకూరి సుధా బాలు సహకారంతో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ లో వీరందరి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతమన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్,పల్లె శ్రీను,భిక్షం, మస్తాన్,వల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## వరి కోతలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



**మాడుగులపల్లి, ఏప్రిల్ 04ప్రభాతవార్త**

యాసంగి వరి కోతలు ప్రారంభమై, వరి దాన్యాలను కొనుగోలు కేంద్రాలకు తెస్తున్న వేళ,మండలంలో వరి పంట కోతలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్. అనంతరం అయన మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, 2026 సంవత్సరానికి యాసంగి, ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు 2389 ధరగాను, సాధారణ రకానికి 2369 కనీస మద్దతు ధర నిర్ణయించినట్లు, రైతులు పండించిన సన్నరకం దాన్యానికి క్వింటాకు 500 రూపాయలను బోనస్ గా ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు, ధాన్యం విషయం లో నాన్యత ప్రమాణాలను పాటిస్తూ,17శాతం తేమ ఉండేలా,తాలు,లేకుండా చూసుకోవాలని తెలిపారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి శివరాం, ఏఈ ఓ శిరీష, రైతులు తదితరులున్నారు.

## కోతుల బెఢద నుంచి విముక్తి

**మాడుగులపల్లి, ఏప్రిల్ 04ప్రభాతవార్త**



మండలంలోని పాములపాడు గ్రామంలో కోతుల బేడధతో ఇబ్బందులు పడుతుండగా, గ్రామ ప్రజల కోరికమేరకు గ్రామంలోని కోతులను పార ద్రోలుటకు ఆంధ్ర నుంచి కొండంగిని కొనుగోలు చేసినట్లు సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య తెలిపారు. ఇకపై గ్రామంలో, ప్రతి వీధిలో కొండంగి ని తిప్పడం వలన, గ్రామస్థులకు కోతుల నుంచి విముక్తి కలగనుందని,అలాగే కుక్కల బెడద నుంచి కూడా గ్రామస్థులకు,చిన్న పిల్లలకు రక్షణ కల్పించాలని కోరారు

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసిన కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్

**మిర్యాలగూడ,ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను మిర్యాలగూడ పట్టణంలోని ఈదు లగూడెం 4వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక శ్రీనివాస్ యాదవ్ శనివారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంట శ్రీనివాస్,వెంకన్న, నరేష్, మల్లేష్ లు ఉన్నారు.



# ఫీజు రీయంబర్స్మెంట్‌పై హైకోర్టు తీర్పు బాధాకరం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**

ఫీజు రియంబర్సుమెంటు పై హైకోర్టు తీర్పు బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణం లో బీసీ హక్కు ల సాధన సమితి కార్యాల యం లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, యుగంధర్ రామకృష్ణ లతో కలిసి పాత్రికే యుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బడుగు పేద వర్గాల విద్యార్థుల ఫీజుల రియంబ ర్స్మెంట్ పథకానికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు రావడం ఎంతో ఆవే దనకు గురిచేసిందని బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఈ తీర్పుతో ప్రశ్నార్థకంగా మారిందని హైకోర్టు లో ప్రభుత్వం తరపున సరైన వాదనలు వినిపించకపోవడం వల్ల నే ఈ పరిస్థితి దాపురించిందని దీనికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని సుప్రీంకోర్టులో తీర్పు పై అప్పీలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేయొద్దని సుప్రీం కోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని 2008 నుంచి అమల్లో ఉన్న ఫీజు రియంబ ర్స్మెంట్ ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ ఫీజులు చెల్లిస్తూ వస్తుందని కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం నిర్లక్ష్యం చేయడం తో పాటు బడ్జెట్లో నిధులు విడుదలలో జాప్యం చేయడం వల్ల తీవ్ర ఇక్కట్ల పాలైన కాలేజీ యాజమా



న్యాలు అనేక సందర్భాల్లో సమ్మెకు దిగుతామని హెచ్చరించి కాలేజీలు బంద్ చేసి తమ నిరసన తెలియ జేస్తే దశల వారీగా ఫీజులు చెల్లి స్తామని ప్రభుత్వం మాట ఇచ్చి బడ్జెట్లో నిధులు విడుదల చేయ కుండా మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కాలేజీల యజమాన్యాలు విద్యా ర్థుల ను కళాశాల ఫీజుల కోసం ఇబ్బందులు పెట్టవద్దని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకు సహకరిస్తామని తెలిపార విద్యా హక్కులను పరిరక్షించేందుకు రాష్ట్రంలోని బీసీ ఉద్యమ బాధ్యు లతో త్వరలో రౌండ్ టేబుల్ సమా వేశం ఏర్పాటు చేస్తామన్నారు

## ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 4, ప్రభాత వార్త :**

ఎండనక వాననక ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు గిటుబాటు ధర కల్పించకపో వడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రైతుల సమస్యలపై వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ కార్యాలయం సూపరిండెంట్ సురేందర్ రెడ్డి కి అందించి అనంతరం ఆయన మాట్లాడుతూ యాసంగి కోతలు ప్రారంభమై 20 నుంచి 40 శాతం పంట చేతికొచ్చిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారు ల చేతిలో మోస పోయే పరిస్థితులు ఉన్నాయని, మధ్య దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొను గోలు చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు.



ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అలాగే మద్దతు ధర వెంటనే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, నాయకులు ఎం వెంక ట్రాజు పాల్గొన్నా రు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



నేరేడుచర్ల ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్గా ఏ హన్విక, జిల్లా విద్యాధికారిగా ఏ కోమల, మండల విద్యాధికారిగా లౌక్య శ్రీ, ప్రధానో పాధ్యాయులు రాలిగా ఎండిజెషన్, పీఈటీలుగా ఎం బలరాం జి రాకేష్ లతో పాటుఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు మండల విద్యాధి కారి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు బట్టు మదులు బాలు బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు చల్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయురాల్లు అన్నపూర్ణ, అనసూర్య, విజయ, బుద్ధమ్మ తదితరులు ఉన్నారు.

## ఈనెల 6 న ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నేరేడుచర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలోఈ నెల 6 న సోమవారం ఉదయం 11:00 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సహకార సంఘంముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ శనివారం తెలిపారు, 20262027 యాంసగి సీజన్ సంభందించి సన్నధాన్యం , దోడ్డు ధాన్యం కోనుగోలు చేయనున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు ఏప్రియల్ 4ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం సంధర్భముగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన క్రిష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వార్డుల సభ్యులంతా శిక్షణలో పాల్గొనాలి

**మేళ్ళచెరువు ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

స్థానిక మండల పరిషత్ కార్యాలయములో శనివారం జరిగిన సమావేశములో యం.పి.డి.ఓ ఖాజాఅజ్గర్అలీ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీనుంచి 10వ తేదీవరకు మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాలులో వార్డుసభ్యులకు తొలివిడుత శిక్షణా సధస్సు ను 8 గ్రామాలకు నిర్వహిస్తున్నామని గ్రామాల అభివృద్ధికోసం వార్డు సభ్యులంతా తప్పనిసరిగా 5రోజులు శిక్షణలో పాల్గొనాలని కోరారు. ఈ తొలివిడతలో మేళ్ళచెరువు, వెంకట్రామాపురం, యర్రగట్టుతండ, కందిబండ, వెల్లటూరు, మంగళికుంటతండ, వేపులమాధారం, నల్లబండగూడెం గ్రామాల వార్డు సభ్యులు పాల్గొనాలని కోరారు. 2వ విడత ఈనెల 15వ తేదీనుంచి 19వ తేదీవరకు 5రోజుల పాటు నిర్వహిస్తామని ఈ 2వ విడతలో హేమ్లాతండ, జగ్గుతండ, కప్పలకుంటతండ, దుబ్బతండ, రామాపురం, రేవూరు, రామాంజనేయతండ, యతిరాజాపురంతండ ఈ గ్రామాల వార్డుసభ్యులు శిక్షణలో పాల్గొనాలని ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించే శిక్షణలో అభివృద్ధి కార్యక్రమాల గురించి శ్రద్ధగా తెలుసుకోవాలని యం.పి.డి.ఓ. కోరారు. ఈ సమావేశము లో కార్యదర్శులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలలో విద్యతో పాటు పౌష్టికాహారం పంపిణీ

కౌన్సిలర్ శ్రీనివాస్



**నేరేడుచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త** అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమ చిన్నారులను చేర్పించాలని 5వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని నర్సయ్యగూడెంలో గల అంగన్వాడీ కేంద్రంలో రికార్డును పరిశీలించి ఏఎల్ఎంఎస్సీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు చదువుతో పాటు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వజియ, విఓఏ ప్రతినిధు ఛాడా అనుష, మన్నెం విటిష, కమిటీ సభ్యులు కృష్ణవేణి, గర్భిణీ స్త్రీరలు, బాలితలు పాల్గొన్నారు.

## నేడు మహా సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిభిరం

**మేళ్ళచెరువు ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

మండలములోని వేపులమాధారం గ్రామములో ఈనెల 5వ తేదీ ఆదివారం రోజున ఉచిత మెఘా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మహాసిమెంట్ ప్లాంట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. అన్నిరకాల వ్యాధులకు ఉచిత వైద్యపరీక్షలు, ఉచిత మందులను అందచేస్తామని వివరించారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక.

**మఠంపల్లి. ఏప్రిల్ 04 ప్రభాతవార్త:**



మండలంలోని పెదవీడు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) అనుబంధ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అధ్యక్షులు గా ఎస్కే భగవాన్, ప్రధాన కార్యదర్శిగా దేశబోయిన వీరయ్య ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి ఇసాక్, కోశాధికారిగా మాతంగి కొండల్ గౌరవాధ్యక్షులుగా పీవీ నరసింహారావు సహాయ కార్యదర్శిగా దుగ్గి సైదులు, ఇంటి మట్టపల్లి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి సంక్షేమ బోర్డులో కార్మికులందరినీ చేర్పించేలా కృషి చేస్తామని కార్మికుల సమస్యలపై పోరాడుతామని వారన్నారు.

# ఘనంగా అష్టోత్తర శతఘటాభిషేకం

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి జన్మనక్షత్రం స్వాతిని పురస్కరించుకొని శనివారం గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు అష్టోత్తర శతఘటభిషేకాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఉదయం నుండి ఘటాభిషేకం కోసం ప్రత్యేక ఏర్పాట్లను ప్రారంభించారు ఆలయ ఆవరణలో 108 వెండి కలశాలను ఏర్పాటు చేసి వాటిలో ప్రత్యేకమైన పోషధులను ఔషధలను మనమూలికలను సుగంధ ద్రవ్యాలను పండ్ల రసాలను వేసి వాటికి ప్రత్యేక పూజలను నిర్వహించి వాటిపైన తెల్లని



వస్త్రాన్ని మంత్రయుక్తంగా పాంచరాత్ర ఆగమ సిద్ధాంత ప్రకారం నిర్వహించారు అనంతరం వేద పండితులు ఆలయ అర్చకులు కలిసి పంచ సూక్తాలను పంచ ఉపనిషత్తులను దశశాంతులను పఠనం చేస్తూ స్వామి అమ్మవార్లకు సుమారు మూడు గంటల పాటు అభిషేకాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అష్టోత్తర శతఘటభిషేకం కార్యక్రమం కోసం 108 కళాశాలకు ప్రధానంగా ప్రధాన కలశాన్ని ఏర్పాటు



చేసి ఆ కలశాన్ని ఆలయ ప్రధాన అర్చకుల తలపై ఉంచుకొని ఆలయం చుట్టూ మూడుమార్లు ప్రదక్షిణం గావించి అనంతరం అంతర్యుక్తంగా ఆతీర్థంతో స్వామి అమ్మవార్లకు అభిషేకం పూర్తి చేశారు అనంతరం స్వామి అమ్మవార్లకు వివిధ రకాల పట్టు వస్త్రాలను అనేక రకాల పుష్పమాలికలతో సౌభాగ్యమానంగా అలంకారం చేసి సాయంకాలం వేళ ప్రత్యేక సేవలో అధిష్టింపజేసి మంగళ వాయిద్యాలతో భాజభజంత్రీలతో ఆలయం చుట్టూ ఊరేగింపు తీశారు ఈ ఊరేగింపులో భక్తులు జయనారసింహ జయ జయ నారాయణ అంటూ నినాదాలు చేస్తూ స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్ డిఇఒ నవీన్ కుమార్ ఆలయ సూపరిండెంట్ సురేందర్ రెడ్డి, చంద్రమోళి, సీతారామాచార్యులు ఆలయ అర్చకులు కాండూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు వజ్జల లక్ష్మణాచార్యులు కిరణ్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసిం హ స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతిని పురస్కరిం చుకొని భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది దీంతో క్యూలైన్లు భక్తులతో కిటకిట లాడాయి. కొండపైన గర్భాల యం, కొండ కింద తులసి కాటేజీ విష్ణు పుష్కరిణి అన్న దానం కళ్యాణ కట్ట తదితర ప్రాంతాలని భక్తులతో నిండి పోయాయి ఎక్కడ చూసినా భక్తుల హలమే కనిపించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచు కొని దేవస్థానం అధికారులు



ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీ అధికంగా ఉండ డంతో దేవస్థానం అధికా రులు భక్తుల కోసం మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి భక్తుల రద్దీ కనిపించింది స్వామివారి దర్శ నానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు దాదాపు 40 వేల మంది భక్తులు స్వామివారి దర్శించుకున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. భక్తులు అధికంగా ఉండడంతో చిన్న పిల్లల తల్లులు వృద్ధులు క్యూ లైన్ లలో చాలా ఇబ్బందులు పడ్డారు.




## భక్తి పారవశ్యం తో భక్తుల గిరి ప్రదక్షిణం



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 04 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతిని పురస్కరించుకొని శనివారం భక్తులు తదేకమైన భక్తిపార్వశంతో కొండ చుట్టూ గిరిప్రదక్షిణ అనుభవించారు. ప్రతినెల స్వాతి నక్షత్రం రోజు చేస్తున్న ఈ గిరి ప్రదక్షిణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ తమ భక్తిని చాటుకుంటున్నారు. అంతేకాకుండా గిరిప్రదక్షిణలో చిన్న పెద్ద తేడా లేకుండా చిన్న పిల్లలనుండి వృద్ధుల వరకు ఈ గిరి ప్రదర్శనలో పాల్గొనడం కొసమెరుపు. తెలంగాణ వ్యాప్తంగా యాదగిరి క్షేత్రంలోని గిరి ప్రదక్షిణ ఉండడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అరుణాచలం తర్వాత రెండవ క్షేత్రంగా యాదాద్రి క్షేత్రం గిరి ప్రదక్షిణలో పేరు తెచ్చుకుంది. ఉదయం 6 గంటల నుండి ప్రారంభమైన ఈ గిరిప్రదక్షిణం మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులు గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణలు దేవస్థానం ఈవో భవాని శంకర్ తో పాటు దేవస్థానం అధికారులు కూడా పాల్గొనడం విశేషం

## జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు



**తుర్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గాయకుడు ఎండీ జహంగీర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు .ఆయన కుటుంబం ప్రస్తుత ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జహంగీర్ కుమారుడికి తెలంగాణ సాహితి అకాడమీలో ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో మరణించిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను కూడా ప్రభుత్వం గుర్తించి వారికి తగిన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు యాట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, గొర్ల రామచంద్రం, మోత్కుపల్లి బిక్షపతి గుండెబోయిన మల్లేశం పాల్గొన్నారు

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఆలేరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ శిబిరాల ద్వారా సాధారణ పరీక్షలతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలకు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బోట్ల సంపత్,జెట్టా నీరజ సిద్దులు, మండల వైద్య అధికారి డాక్టర్ హైమావతి,హెచ్ ఈ ఓ యాకయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సత్కారం.

**రాజాపేట ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

నమిల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా చక్కటి విధి నిర్వహణ చేసిన పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముప్పారపు శ్రీనివాస రెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి శ్రీనివాస రెడ్డి స్వగృహం లో సన్మానించి అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ , సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఐ కుంట్ల అమరేందర్ రెడ్డి , బి .పరమేష్, టి.ఉమామహేష్ , మండల అధ్యక్షులు సంపతి సుబ్బరాజు లు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తుర్కపల్లి ,ఏప్రిల్ 4 ప్రభాతవా ర్త**

పెద్దతండ, చొక్లా తండా గ్రామాల్లో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచి భూక్య రాజారాం నాయక్ ప్రారంభించారు.గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలను ఇప్పించాలని అన్నారు. గ్రామంలో 180 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు ,ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు శంషుద్దీన్, రాఘవేందర్, బైఫ్ ప్రవీణ్, గోపాలమిత్రలు బాలేష్ ,వీరు ,ప్రవీణ్, ఉపసర్పంచ్ భూక్య కిషన్ నాయక్, వార్డు సభ్యులు చందర్ నాయక్, భూక్య మధు నాయక్ ,భూక్య పిక్లా నాయక్, నవీన్ ,తదితరులు పాల్గొన్నారు

## భక్తులను అలరించిన సాంస్కృతిక విభావరి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి జన్మనక్షత్రం స్వాతిని పురస్కరించుకొని భక్తుల కోసం సాంస్కృతిక విభావరి కార్యక్రమంలో భాగంగా హైదరా బాద్ కు చెందిన సంస్కృతి క కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఎంతో ఆకట్టుకుంది..సుమారు గంట పాటు జరిగిన ఈ నృత్య భక్తులను ఎంతో ఆహ్లాద పరిచింది.



## సమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా.

**రాజాపేట: ఏప్రిల్ 4 ప్రభాతవా**

ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కారం కోసం నిత్యం సీపీఐ పోరాటాలు చేస్తోందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరు రాజయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ వర్గ సభ్యులు చిగుళ్ల లింగం లు అన్నారు. శనివారం రాజపేట మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని వివరించి చెబుతూ కమ్యూనిస్టు పార్టీని బతికించాలని పేదలకు అండగా నిలబడుతుందని సమాజం మార్పు కోసం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో కొల్లూరి రాములు, దయ్యాల సిద్ధులు, బొద్దుల మహేష్ పాల్గొన్నారు.

# భీమ్ దీక్ష ఆరోగ్య జాతరను విజయవంతం చేయాలి

**.తుంగతుర్తి . ఏప్రిల్ 4. ప్రభాత వార్త...**

ˊర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వేరో నెట్వర్క్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ప్రజా సంక్షేమానికై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశించిన మార్గంలో పయనిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడతామన్నారు. భీమ్ దీక్ష కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య జాతరను విజయవంతం చేయడం ద్వారా ప్రజల్లో అక్షరం, ఆరోగ్యం, ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించడం, మరియు అంబేద్కరిజం స్ఫూర్తితో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. నేటి కార్యక్రమానికి స్వేరో నెట్వర్క్ చీఫ్ కన్వీనర్ బల్గురి దుర్గయ్య, వైస్ చైర్మన్ బాల ప్రసాద్,



రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తినీ వీరయ్య, జనరల్ సెక్రెటరీ దారమల్ల ప్రకాష్, హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ నరసయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను, కొండగడుపుల ఎల్లయ్య, చెరుకుపల్లి లక్ష్మణ్, బొడ్డు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు తీర్చడానికే ప్రజా పాలన

**తుంగతుర్తి . ఏప్రిల్ 4. ప్రభాత వార్త...**

మండలం పరిధిలోని బాపన్ భాయ్ తండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సాంస్కృతిక కళాజాత జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళిక ఐదు దశల్లో అమలు కానుంది గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడం, హామీల అమలు, సంక్షేమ పథకాలు, పారిశుద్ధం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, గంజాయి డ్రగ్స్ నిర్మూలన, వడదెబ్బ తీవ్రత పై ప్రజలకు



సాంస్కృతిక కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి ్మ, ములకలపల్లి మల్లమ్మ, సిరుపంగి రాధ, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పై దాడి చేసిన గూండాలను కఠినంగా శిక్షించాలి

**తుంగతుర్తి. ఏప్రిల్ 4. ప్రభాత వార్త...**

నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అక్రమంగా చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రం లో ప్రభుత్వం పై పెరుగుతున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ పెద్దల ఆలోచన ప్రకారమే ఇలాంటి అరాచకాలు చేస్తున్నారని. ప్రజలు గ్రహించారని తగిన విధంగా గుణ పాఠం చెప్పాలని సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జరిగినప్పుడు పోలీసులు చర్య తీసుకుని ఉంటే మళ్ళీ ఇక్కడ పునరావృతం కాకుండా ఉండేదని అన్నారు. ఒక చోట జరిగినప్పుడు పోలీసులు చర్య తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వల్లనే



అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి అనేది తెలంగాణ రాష్ట్రం సాధించిన్న ప్రజ మనోభావాలను దెబ్బతీయాలనే కుట్రలో భాగమేనని అన్నారు. ఇలాంటి అరాచకాలు రాష్ట్రం లో మరెక్కడా జరగకుండా ఉండాలంటే పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఎన్ని అరాచకాలు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత పోగొట్టుకోలేరని అన్నారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు. ప్రజలు సంయమనం తో సమయం కోసం ఎదిరి చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ జిల్ల నాయకులు గుండగాని రాములు గౌడ్ పాల్గొన్నారు

## పాఠశాలను తనిఖీ చేసిన సర్పంచ్ కాసా నరేందర్



**నూతనకల్.. ఏప్రిల్ 04 ప్రభాత వార్త...**

మండల పరిధిలోని అలుగునూరు ఎంపీపీ ఎస్ పాఠశాలను సర్పంచ్ కాసా నరేందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసినానంతరం మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు ఇంగ్లీష్ పై ఎక్కువ మక్కువ కలిగి ఉండాలని అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని వారికి సూచించారు అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు వారి వెంట ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య వార్డు సభ్యులు కొండల్ బంటు యాదగిరి వనం నాగరాజు పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జాగృతి పార్టీలో చేరిన మందడి సోమిరెడ్డి

**నూతనకల్... ఏప్రిల్ 04 ప్రభాతవార్త..**



. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సోమిరెడ్డి శనివారం హైదరాబాదులోని జాగృతి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో పార్టీలో చేరినట్లు జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ తెలిపారు ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు పిట్టల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**ప్రభాతవార్త, ఏప్రిల్ 4: హాలియా**

మున్సిపాలిటీ పరిధిలోని అనుముల కె.వి కాలనీ సమీపంలో శనివారం సాయంత్రం పలువురు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో వల్లేపు కోటి పట్టుబడగ, ఓర్సు నాగరాజు, సంపంగి తిరుపతి, సంపంగి కళ్యాణ్ లు పరారైనట్లు పేర్కొన్నారు. పట్టుబడిన కోటి దగ్గర నుంచి 500 రూపాయల నగదు, 52 పేక ముక్కలు, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ప్రజలు ఇలాంటి అక్రమ కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుందామని హెచ్చరించారు

# సూర్యాపేట వార్త

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి



**తుంగతుర్తి. ఏప్రిల్ ప్రభాత వార్త...**

పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం అందిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మినీస్టేడియంలో రైతులువడ్లు పొయ్యోద్దంటూ తహశీల్దార్ కి వినతి

**తుంగతుర్తి . ఏప్రిల్ ప్రభాత వార్త...**



మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో వడ్లు పొయ్యోద్దంటూ క్రీడాకారులు, యువకులు శనివారం తహశీల్దార్ దయానందం కు వినతిపత్రం అందించి మాట్లాడుతూ. మినీ స్టేడియంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో మార్నింగ్ వాకర్స్, ఈవినింగ్ వాకర్స్ లకు ఇబ్బందికరంగా ఉందని వారు తెలిపారు. ప్రతిసారి మినీ స్టేడియంలో వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నిరక్ష ్యంగా స్టేడియంలో మొత్తం ఇసుక ,రాళ్లు, చెత్తాచెదారంతో వదిలేసి వెళ్ళిపోతున్నారని దీంతో క్రీడలకు ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో మడూరి రమేష్, ఉప్పుల రాంబాబు, ఎల్లబోయిన శ్రీకాంత్, భాష, జవాజి నాగరాజు, ఆంజనేయులు, తాడూరి సైదులు తదితరులున్నారు

## సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 03 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కర్నాటి వెంకన్న, ఉప సర్పంచ్ లింగంపల్లి రవీందర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి, సూర్యాపేట జిల్లా టీం లీడర్ వేముల శ్రవణ్ నేతృత్వంలోని కళాబృందం ఆట, పాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుడు వెన్నెల నాగరాజు, వేముల శ్రవణ్, ఈర్ల సైదులు, మేడిపల్లి వేణు, చల్లా లక్ష్మి ్మ, వంటేపాక ప్రియాంక, మేడి ప్రియదర్శిని, పోతరాజు శిరీష, నెమ్మాది స్రవంతి, మేడి ఇంద్రజ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ ల తో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్



స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్, రెవెన్యూ కే సీతా రామారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు కోదాడ సూర్యాపేట హుజూర్నగర్ సూర్యనారాయణ, వేణు మాధవరావు, శ్రీనివాసులు, ఎన్నికల విభాగం సూపరిడెంట్ సంతోష్ కిరణ్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రుద్రంగి ఏసి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

**.సూర్యాపేట,ఏప్రిల్ 4 (ప్రభాత వార్త) :**

అన్ని హంగులతో రుద్రంగి ఏసి కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సెవెన్ స్టార్ హోటల్ సమీపంలో నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పలువురు అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహాలకు అవసరమైన డిజైన్‌తో, సకల సౌకర్యాలతో ఫంక్షన్ హాల్ నిర్మించారన్నారు. వివాహాలతో పాటు ఇతర ఫంక్షన్లు చేసుకునేందుకు అనువుగా ఈ ఫంక్షన్ హాల్‌ను ఉందన్నారు. పెద్ద హాల్ తోపాటు భోజనాలు చేసేందుకు అనువుగా డైనింగ్ హాల్, వంటలు వండేందుకు సపరేట్ కిచెన్, పూర్తి స్థాయిలో లైటింగ్, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. ఒకే సారి నాలుగు ఫంక్షన్ లు జరుగుతాయని తెలిపారు. చుట్టూ కంపౌండ్ వాల్



ఏర్పాటు చేశారు. టాయిలెట్స్, ఇతర సౌకర్యాలు కల్పించడంతో అన్ని హంగులతో ఫంక్షన్ హాల్ పూర్తి చేశారన్నారు. ఈ ఫంక్షన్ హాల్ ను సూర్యాపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. అనంతరం స్వర్ణగిరి అర్చకులతో స్వామివారి వెంకటేశ్వర స్వామి, పద్మావతి దేవి, అలివేలు మంగమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి

### వెంపటి గ్రామంలో దాయం విక్రమ్ రెడ్డి విగ్రహావిష్కరణ సభకు హాజరైన ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ నెలికంటి కంటి సత్యం

**తుంగతుర్తి. ఏప్రిల్ 4.(ప్రభాత వార్త) :**

ప్రజా సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి నమ్మిన సిద్ధాంతానికి నైతిక విలువలకు ఆదర్శాలకు మార్గదర్శకంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి అని ఎమ్మెల్యే మందుల సామెల్, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు రాజకీయాల్లో ఎలాంటి మచ్చలేని గొప్ప వ్యక్తిత్వం కలిగిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామ్రేడ్ దాయం విక్రం రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించిన సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి రాజకీయ జీవితంలో దాదాపు 30 ఏళ్ల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కీలక పాత్ర పోషించారన్నారు. నిస్వార్థ సేవాభావంతో ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. 1970 వ దశకం లో ఉవ్వెత్తున నడుస్తున్న విప్లవోద్యమంలో పాలు పంచుకుని పి డి ఎస్ యు లో చేరి గ్రామ యువత సహకారంతో రైతు కూలి సంఘాలు ఏర్పాటు చేసి పోరాడిన వ్యక్తి అన్నారు. తన తండ్రి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దాయం రాజిరెడ్డి ఆలోచనల మేరకు సిపిఐ పార్టీలో చేరి 1981 లో మొదటిసారి వెంపటి గ్రామ సర్పంచ్ గా గెలుపొందడమే కాకుండా తదనంతరం 1988లో





ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికయ్యారని తెలిపారు. గ్రామంలో ఐక్యత ప్రశాంతత అభివృద్ధి ప్రధాన అంశాలుగా తీసుకొని తన పాలనను కొనసాగించినట్లు తెలిపారు. 1982 లో నవీన యువజన మండల ని స్థాపించి యువతకు క్రీడల పట్ల ఆసక్తిని, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించారని అన్నారు. 18 ఏళ్లపాటు అప్రహితంగా క్రీడా పోటీలు నిర్వహించి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి ఎంతో మంది క్రీడా నేపథ్యంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రావడానికి దోహదపడ్డారన్నారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, నైతిక విలువలు, ఆదర్శాలు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రజానాయకుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ డైరెక్టర్ గుడిపాటి సైదులు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బండ ప్రకాశ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్లు కపోతం రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు సభావత్ బికోజిపలు గ్రామాల సర్పంచులు, రేగటి రవి వివిధ పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



# బిఆర్ఎస్ పార్టీ దాడులకు భయపడదు

### సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు

**తుంగతుర్తి. ఏప్రిల్ 4. ప్రభాత వార్తతెలంగాణ**



రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మనీ సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపక్క ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరలించేందుకు కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చౌకబారు పనులకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజా రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చుతున్నాడనీ అన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతున్నాయంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. శాంతి భద్రతలు కేసీఆర్ పాలనలో ఏ విధంగా ఉండేవో నేటి కాంగ్రెస్ పాలనలో ఏ విధంగా ఉందో జరుగుతున్న సంఘటనలు బట్టి చెప్పవచ్చని అన్నారు. పోలీసులు ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సింది పోయి , అధికార కాంగ్రెస్ నాయకులకు కొమ్ముకాయడం విడ్డూరం గా ఉందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని రానున్న కాలంలో తిరిగి కెసిఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు. అరాచక వాదులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా సాధించాడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఇలాంటి చిల్లర పనులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రజలు తగిన సమయంలో తగిన రీతిలో కాంగ్రెస్ పాలకులకు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు

# షెడ్యూల్డ్ కులాల రైతులకు శిక్షణ

**మోతె ఏప్రిల్ 4 ప్రభాత వార్త.**



...మోతె మండలంలోని కరక్కాయల గూడెం గ్రామంలో మిరప పంటపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని కేవీకే గడ్డిపల్లి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఐ సి ఏ ఆర్ ఆర్ ఐ ఐ పి ఎం న్యూ ఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటలపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సమతుల్య ఎరువుల వినియోగం ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్. నరేష్ మిరప పంట రకాలు, అనుకూల నేలలు, ఎరువుల నిర్వహణ, పురుగులు-వ్యాధుల నియంత్రణపై వివరించారు. మృతిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ భూమిలోని పోషకాలు, ఎరువుల సమర్థ వినియోగం, జీవ ఎరువుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కరక్కాయల గూడెం, అన్నారిగూడెం, ఉర్లుగొండ, బుర్కచర్ల, సర్వారం గ్రామాలకు చెందిన 64 మంది రైతులు శిక్షణలో పాల్గొన్నారు. అనంతరం రైతులకు 5 కిలోల జీవ ఎరువులు, సోలార్ ట్రాప్స్, స్టికీ ట్రాప్స్, నీమాయిల్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాతాకుల విజయలక్ష్మి శ్రీ, ఏఓ అరుణ, ఏఈఓ రేష్మ, హెచ్ఈఓలు మరియు రైతులు పాల్గొన్నారు

## కలుషిత నీటితో చెరువులో చేపలు మృతి

నేరేడుచర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల చెరువులో నీరు కలుషితమై చేపలు మృతి చెందినట్లు చెరువు కమిటీ సభ్యులు, స్థానికులు తెలిపారు, గ్రామంలోని డ్రైనేజీ కాలువ నీరు చెరువులో కలవడం వల్లగత పది రోజుల నుండి కింటన్నరచెపలు మృతి చెందాయని, చెరువు నీటిని వాటర్ టెస్టింగ్ పంపగా గ్రామంలోని డ్రైనేజ్ వాటర్ చెరువులో కలవడం వల్ల చెరువు నీళ్ల కలుషితమైనట్లు గుర్తించారని, చేపలు మృతి చెందడంతోచెరువు పరిసర ప్రాంతం నుండి దుర్వాసన వస్తుందని మృతి చెందిన చేపలను చెరువులో నుండి తీసి దుర్వాసనను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు

## బాధ్యతలు చేపట్టిన ఆయుర్వేధ డాక్టర్ సతీష్ రెడ్డి

మేళ్ళచెరువు ఏప్రిల్ 04 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన మేళ్ళచెరువులో గల ప్రభుత్వ ఆయుర్వేధ వైద్యశాలలో శనివారం డాక్టర్ సతీష్ రెడ్డి బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ పసుపులేటి నాగమణినాగేశ్వరరావు మాట్లాడుతూ సంవత్సరముల నుంచి ఖాళీగా ఉన్న డాక్టర్ స్థానం నేడు భర్తీ అయినందుకు చాలా సంతోషముగా ఉన్నదని అన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఏప్రిల్ 04 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిల కించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనసూయమ్మ జీవితం అందరికీ ఆదర్శం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి



**గరిడేపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఈ ప్రాంత సిపిఎం ఉద్యమ కెరటం మేదరమెట్ల అన సూయమ్మ జీవితం అందరికీ ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో శనివారం మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగిన అనసూయమ్మ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన శైలిలో మహిళా నాయకురాలుగా పేదల పక్షాన నిలబడి పోరాట పటిమను ప్రదర్శించిన అనసూయమ్మ నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ తన భర్త కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు కావడంతో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన వెన్నంటి నిలిచి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం జరిగిన ఉద్యమ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. తెలంగాణలో నైజాం, రజాకార్ల రాచరిక పాలన కొనసాగుతున్న సమయంలో అనసూయమ్మ మహిళా అయినప్పటికీ తన భర్త చూపిన బాటలో నిలిచి అన్యాయాలను, అక్రమాలను ఎదిరించి పోరాడిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. భర్త సీతారామయ్య కు వెంట ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఆ కాలంలో వచ్చిన నిర్బంధాలను తట్టుకొని ఇల్లు వదిలి, గ్రామం వదిలి పోలీసు నిర్బంధాలను తప్పించుకొని ఇతర జిల్లాలకు వలస పోయి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉద్యమానికి ఊపిరి పోసిందని ఆయన గుర్తు చేశారు. అనసూయమ్మ పోరాటాలను, త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ తీవ్ర నిర్బంధ రోజుల్లో కూడా ఎన్నోసార్లు పోలీసులు, మిలటరీ ఇంటిని దోపిడీ చేసినప్పటికీ మొక్కవోని దీక్షతో ఉద్యమం కోసం నిలబడ్డ మహోన్నతమైన మహిళా శక్తి అనసూయమ్మ అని ఆమె కొనియాడారు. మొదట అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మది వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు పోటు లక్ష్మయ్య గారు సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యల్లావల రాములు మాజీ సర్పంచ్ మేకల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు అరుణ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి కొదమగుండ్ల నగేష్ ఎస్ కే సైదా ముత్యాలు సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు చిలుకూరు మండల కార్యదర్శి రాములు హుజూర్నగర్ మండల కార్యదర్శి పి హుస్సేన్ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య యానాల సోమయ్య అంబటి బిక్షం శాఖ కార్యదర్శి యానాల బిక్షమయ్య మాజీ ఎంపీటీసీ సుశీల బోయిళ్ల అర్జున్ దోసపాటి బిక్షం సుధాకర్ రాయిరాల శ్రీనివాస్ వేమగాని వెంకటేశ్వర్లు సారెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు

## నాగార్జున సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మఠంపల్లి. ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



మండలంలోని నాగార్జున సిమెంట్ పరిశ్రమ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా శనివారం పరిశ్రమ హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ 2008 నుండి 2026 వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించి ఇప్పటివరకు 1635 యూనిట్ల రక్తాన్ని డోనర్స్ ద్వారా సేకరించడం జరిగిందని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి అందించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా ఇతరులకు ప్రాణదానం చేసిన వారు అవుతారని ఆయన అన్నారు. ఈ రక్తదాన శిబిరాలలో ఎక్కువగా యువకులు రక్తాన్ని డొనేట్ చేస్తుంటారు కానీ ఈరోజు పరిశ్రమలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మట్టపల్లి గ్రామానికి చెందిన డి దుర్గా అనే మహిళ బ్లడ్ డొనేట్ చేయడం జరిగిందని ఆమె అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి హెచ్ ఆర్ మేనేజర్ దస్తగిరి రెడ్డి డాక్టర్ సంధ్య హాస్పిటల్ సిబ్బంది రామచందర్ రాజు మెమోరియల్ హెల్త్ సెంటర్ సిబ్బంది సూర్యాపేట జిల్లా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గజ వాహనంపై ఘనంగా స్వామివారి ఊరేగింపు

హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో అధ్యయనోత్సవంలో భాగంగా శనివారం శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేతముగా గజ వాహనంతో రథసేవ ఊరేగింపు కార్యక్రమం బూరుగడ్డ మాచవరం గ్రామంలో వైభవంగా నిర్వహించారు.తదుపరి నిత్య హోమం, బలిహరణం, ఆరగింపు ,నిత్య పూర్ణాహుతి, మంగళ శాసనం ,తీర్థప్రసాద గోష్టి జరిపించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞచార్యులు శ్రీమాన్ ముదుంబై పవన్ కుమారా చార్యులు, ఆలయ కార్యా నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగానీ సతీష్, ప్రార్థన బోయిన గంగయ్య, గూడేపు నాగలింగం,పిట్టల గురవయ్య,అద్దంకి సంధ్య, కస్తల శంకర్, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, హుజూర్ నగర్ తహసిల్దార్ బండ కవిత దంపతులు, దేశగాని సాంబశివ గౌడ్, అద్దంకి నాగేశ్వరరావు, సమ్మెట నాగేశ్వరరావు, యరగాని గురువయ్య, వీరస్వామి, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,వై రమేష్,వై ఉపేందర్ ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండించిన చిరుమర్తి



**నకిరేకల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** మాజీ సీఎం గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్రంగా ఖండించారు. శనివారం నకిరేకల్‌లో విలేఖరులతో మాట్లాడిన ఆయన గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పిరికిపంద చర్య అని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందని, కాంగ్రెస్ నాయకుల అరాచకాలకు అడ్డుకట్ట లేకుండా పోయిందని విమర్శించారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు వివిధ రూపాల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ నాయకుడు, రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ క్యాంపు కార్యాలయంపైనే దాడి జరగడం రాష్ట్ర పరిస్థితులను ప్రతిబింబిస్తోందన్నారు. పోలీసులు తటస్థంగా వ్యవహ రించాల్సిన చోట కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భయపడబోరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలు సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొంటామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్ వా డీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,ఏప్రిల్ 4. ప్రభాతవార్త:.

చిన్నారులు, గర్భిణీలు,బాలింతలు, కౌమార దశ పిల్లలకు సేవలందిస్తున్న సమగ్ర శిశు అభివృద్ధి పథకం ( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్ వా డీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని దుగ్గే పల్లి సర్పంచ్ మేకల వెంకట్ అన్నారు. శనివారం స్థానిక అంగన్ వా డీ కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ చైర్మన్ గా వ్యవహరించే అంగన్ వా డీ కేంద్రాల పర్యవేక్షణలో కేంద్ర నిర్వహణలో నిర్వాహకులు ఎలాంటి అలసత్వం వహించకుండా సమయపాలన పాటించి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందించాలన్నారు. కేంద్రాల సక్రమ నిర్వహణలో తమ వంతు సహకారం ఉంటుందని అందరూ సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మాతా శిశు మరణాలను తగ్గించడంతోపాటు, పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన ఆహారపదార్థాలను అందించి చిన్నారులు, కౌమార దశ బాలికల్లో రక్తహీనతను తగ్గించి అక్రమ దత్తత, బాల్యవివాహాలను



నియంత్రించాలన్నారు. కేంద్ర నిర్వాహలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మంచి సేవలనుంచి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సతీష్,లక్ష్మణ్,సైదులు, అంగన్ వా డీ టీచర్లు కరుణ,రమణ గ్రామస్తులు నరేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులున్నారు.

## బీబీనగర్ పీహెచ్‌సీలో కిశోర బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

:బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 14 సంవత్సరాల కిశోర బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోనిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కిశోర బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. 14 సంవత్సరాల వయస్సులో ఈ టీకా వేయించుకోవడం ద్వారా భవిష్యత్‌లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. అర్హత కలిగిన ప్రతి బాలిక ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను టీకా కార్యక్రమానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, సూపర్‌వైజర్లు శాంతాకుమారి, ప్రభాకర్, ఎంపీహెచ్‌ఏ వసంత, కవిత, డీఈఓ శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ నీటి ఎద్దడినివారణకు ప్రత్యామ్నాయ చర్యలు

**2.5 కోట్ల నిధులతో ముందస్తు ప్రణాళికలు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:

జిల్లాలో రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు జిల్లా యంత్రాంగం దూకుడు చూపిస్తోంది. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి రూ.2.5 కోట్ల నిధులతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తూ, గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు వేగవంతం చేశారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు నిరంతరం పర్యవేక్షణ చేస్తుండగా, మిషన్ భగీరథ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కరుణాకర్ క్షేత్రస్థాయిలో అమలుపై దృష్టి సారిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా 427 గ్రామపంచాయతీలు, వాటి పరిధిలోని 716 ఆవాసాలకు తాగునీటి సరఫరా కొనసాగుతున్నప్పటికీ, డిమాండ్‌కు సరిపడా నీరు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం అవసరం 88.76 ఎంఎల్డీగా ఉండగా ప్రస్తుతం కేవలం 53.96 ఎంఎల్డీ మాత్రమే సరఫరా అవుతోంది. దీంతో దాదాపు 35 ఎంఎల్డీకి పైగా లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా హెచ్‌ఎండబ్ల్యూఎస్ పరిధిలోని 516 ఆవాసాలకు 59.90 ఎంఎల్డీ నీరు అవసరముండగా ప్రస్తుతం 27.87 ఎంఎల్డీ మాత్రమే సరఫరా అవుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.మండలాల వారీగా పరిశీలిస్తే ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి, పోచంపల్లి, వైటిడిఏ ప్రాంతాల్లో గణనీయమైన లోటు ఉంది. పోచంపల్లి మండలంలో అవసరానికి సగం కూడా నీరు అందకపోవడం, వైటిడిఏ పరిధిలో సగానికి తక్కువ సరఫరా జరుగుతుండటం గ్రామీణ ప్రాంతాల్లో సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. ఏకేబీఆర్, ఆగుమెంటేషన్ వంటి ప్రధాన వనరుల నుంచి కూడా పూర్తి స్థాయిలో సరఫరా జరగకపోవడం గమనార్హం.ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధికారులు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం 350 చేతి పంపులు, 630 సింగిల్ ఫేజ్ బోరు మోటర్లు, 1782 త్రీఫేజ్ పీడబ్ల్యూఎస్ మోటర్లు, 35 ఓపెన్ వెల్స్ ద్వారా నీటి సరఫరా నిర్వహిస్తున్నారు. అదనంగా నీటి కొరత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 11 వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుని ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసుకోవడం, మోటర్ల నిరంతర పనితీరును పర్యవేక్షి ంచడం, రోజువారీ నీటి సరఫరా షెడ్యూల్‌ను కట్టుదిట్టంగా అమలు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో నీటి వృథాను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.రాబోయే వేసవి నెలల్లో పరిస్థితి మరింత క్లిష్టం కావొచ్చని అంచనా వేస్తూ ముందస్తుగా చర్యలు చేపట్టడం ద్వారా నీటి ఎద్దడిని నియంత్రించగలమనే విశ్వాసం అధికారుల్లో వ్యక్తమవుతోంది. మండల స్థాయి అధికారులతో నిరంతర సమీక్షలు నిర్వహిస్తూ, ప్రతి గ్రామంలో నీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా కదులుతోంది.మొత్తంగా సరఫరా లోటు ఉన్నప్పటికీ, సమగ్ర ప్రణాళిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, అదనపు వనరుల వినియోగంతో నీటి ఎద్దడిని అధిగమించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరిగే కొద్దీ ఈ చర్యల ఫలితం ఎంతవరకు ఉంటుందన్నది కీలకంగా మారింది.

# మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశాలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నేపథ్యంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలనే దిశగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించిన ఆయన, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా బూత్ స్థాయి అధికారులకు సమగ్ర శిక్షణ అందించడంతో పాటు, బూత్ స్థాయి ఏజెంట్లు మరియు రాజకీయ పార్టీలకు శిక్షణకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేయాలని తెలిపారు. ఎక్కడైనా బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా వెంటనే నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి తదితర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కార్యాలయాలకే భద్రత లేకపోవడం ఆందోళనకరమని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ కార్యకర్తలు హద్దుమీరి రౌడీయిజానికి పాల్పడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు వారికి ప్రోత్సాహం ఇస్తున్నాయని ఆరోపించారు. బహిరంగ సభల్లో , శాసనసభలో చేసిన వ్యాఖ్యల ప్రభావంతోనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయని అన్నారు.గతంలో కూడా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు జరిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇప్పుడు గజ్వేల్ ఎమ్మెల్యే కార్యాలయంపై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు.ఈ దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా ప్రతిచర్యకు దిగే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.అధికారంలో ఉన్నామనే అహంకారంతో వ్యవహరించవద్దని, భవిష్యత్తులో పరిస్థితులు మారుతాయని, అప్పటి పరిణామాలను ముందుగానే ఆలోచించుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు

## మిర్యాలగూడలో యుద్ధ వ్యతిరేక ర్యాలీ

**హాజరైన సామాజిక వేత్తలు వివిధ ప్రజా సంఘాలు**

మిర్యాలగూడ ఏప్రిల్ 4 ప్రభాతవార్త




అమెరికా ఇజ్రాయిల్ కలిపి ఇరాన్ పై చేస్తున్న ప్రజా స్వామికి యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని శనివారం మిర్యాలగూడ పట్టణంలో వివిధ ప్రజా సంఘాలు సామాజికవేత్తలు వివిధ రాజకీయ పార్టీలు కలిసి భారీ సంఖ్యలో అమరవీరుల స్థూపం వద్ద నుండి రాజీవ్ చౌకు వరకు అక్కడి నుండి తిరిగి అమరవీరుల స్తూపం చేరుకొని బీసం రామయ్య అధ్యక్షతన సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మాట్లాడుతూ యుద్ధాన్ని ఆపి వెంటనే శాంతి చర్చలు కొనసాగించాలన్నారు. జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ మువ్వా రామారావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా ప్రభావితం చేస్తాయని, యుద్ధం వల్ల ఏ దేశం కూడా అభివృద్ధి చెందన్నారు. మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దాన్ని ఆపడానికి భారతదేశ ప్రభుత్వం కూడా కృషి చేయాలని, లేకపోతే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, సత్యనారాయణ రావ్, మోసమ్ హుస్సేన్, ముస్లిం మైనార్టీ నాయకులు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, జాడి రాజు,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, సామాజిక వేత్త కిరణ్మయి, ఉదయ, యుటిఎఫ్ నాయకులు బక్క శ్రీనివాసచారి,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ల పల్లి రవి, బొప్పని నగేష్, స్వామి, డివైఎఫ్ఐ నాయకులు రవి నాయక్, హరికృష్ణ, హాఫీజ్,దశరథ నాయక్,వెంకటేశ్వర్లు, 47 వార్డ్ ఇన్చార్జ్ అలీమ్, గయాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త



భువనగిరి సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ ఆధ్వ ర్యంలో శనివారం మున్సిపల్ కార్యాయంలో చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ ని సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సన్మానకార్యక్రమం లో కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పచ్చుల జగన్,పిట్టల బల్ రాజు, డాకూరి ప్రకాష్‌పాల్గున్నారు.

## అనారోగ్యం పాలైన పలువురి నాయకులను పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి.

సూర్యాపేట, ఏప్రిల్ 04, ప్రభాతవార్త



ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి కాలు పిఆపరేషన్ చేయించుకుని బాలెంల గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి. అలాగే గత కొంతకాలంగా అనారోగ్యం, కారణంగా చివ్వేంల మండలం చందుపట్ల గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ మారినేని సుధీర్ రావు ల నివాసాలకు వెళ్లి ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, వారితో పాటుగా , బిఆర్ఎస్ పార్టీ, జిల్లా, మండల నాయకులు, ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మోత్కూర్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త



మోత్కూర్ మండలం దత్తప్ప గూడ గ్రామంలో అనారోగ్యంతో జినకల అంజయ్య మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏపీ ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్లయాదగిరి రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

## విశ్వాసుల రక్షణ విమోచనానికి ప్రతీక ఈస్టర్

పాస్టర్ : హరి బాబు

మాడుగులపల్లి, ఏప్రిల్ 04ప్రభాత వార్త



మరణం చివరిది కాదని, తదుపరి జీవితం ఉందనే నమ్మకాన్ని ఇచ్చేదే ఈస్టర్. ఈస్టర్ క్రైస్తవులు జరుపుకునే ముఖ్యమైన రోజు, యేసు సిలువ వేయబడిన 3రోజుల తర్వాత,ఆయన పునరుత్థానాన్ని జరుపు కుంటుంది. ఇది మరణం పై, జీవం సాధించిన దేవా ప్రమానం నెరవేరడానికి, విశ్వాసుల, రక్షణ, విమోచనానికి ప్రతీక ఈస్టర్. అని కల్వల పాలెం తెలుగు బాప్టిస్ట్ సంఘ కాపరి హరిబాబు తెలియ చేశారు.ఈస్టర్ రోజు గుడ్లు, కోడిపిల్లలు, కుందేళ్ళ, వంటి అనేక సంప్రదాయాలకు కొత్త జీవితానికి ప్రతీకగా ఈస్టర్ నిలుస్తుందని అన్నారు.

## భూ సేకరణ ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలి

ఏప్రిల్ 04 హన్మకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బా పాయ్ అధికారులకు సూచించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల జారీ, తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో భూ సేకరణ ప్రక్రియలో భాగంగా పెగ్ మార్కింగ్ వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కూడా మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన వివిధ సర్టిఫికెట్ల జారీ లో పెండింగ్లో ఉంచవద్దని సూచించారు. అదేవిధంగా జన గణనకు సంబంధించి హౌస్ లిస్టింగ్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడంలో సహాయ సహకారాలను అందించాలని తహసీల్దారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో అందరం కలెక్టర్ రవి,హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ధర్మసాగర్, ఏప్రిల్ 4 (ప్రభాతావార్త):

ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం సిఎం రిలీఫ్ ఫండ్ (సహాయనిధి) చెక్కులను స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోమదేవరపల్లి గ్రామానికి చెందిన గోనెల వేణుకుమార్ మరియు పోలు మొగిలికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, అవసరంలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమదేవరపల్లి మాజీ సర్పంచులు తోట మంజుల, కిష్టయ్య, కుక్క సారయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలు మహేందర్, ఐదవ వార్డ్ సభ్యుడు బోడ కుమార్, పార్టీ నాయకులు పోలు చంద్రయ్య, పోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## టాలీవుడ్ డైరెక్టర్ గా భీంపల్లి యువకుడు బండ రమేష్..

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన బండ రమేష్ (రామ్ నందన్) టాలీవుడ్ లో డైరెక్టర్ గా ప్రసిద్ధి చెందారు. గత 15 సంవత్సరాల నుండి చిత్రసీమలో ప్రవేశం చేసి అగ్రశ్రేణి దర్శకుల దగ్గర అసోసియేట్ డైరెక్టర్ గా పనిచేసి తాజాగా ఒక అరబిక్ చిత్రానికి దర్శకత్వం వహించి శనివారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో తెలుగు నూతన చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.ప్రముఖ నటుడు దిగవంత డాక్టర్ శ్రీహరి కుమారుడు హీరోగా చేస్తున్న చిత్రానికి బండ రమేష్ దర్శకత్వం వహించనున్నారు. దానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు శనివారం హైదరాబాదులోని రామానాయుడు స్టూడియోలో వైభవంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ హీరో సాయిధరమ్ తేజ్ తో పాటు నాగబాబు కుమార్తె కొనిదల నిహారిక హాజరయ్యారు. దీనితో భీంపల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు.

## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

ఏప్రిల్ 04 హన్మకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ అధికారులకు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు.. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను బాధ్యతలను డిఎంహెచ్ఓ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ లక్ష్మీ ్మ రమాకాంత్, ఏసీపీ నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్, డాక్టర్ మధుకర్ యాదవ్, డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మజీ, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ యాదవ్,, డెమో వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఆయుష్ డిపిఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## రన్ ఫర్ జీసస్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ఏప్రిల్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం ఎంతగా దోహదపడుతుందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. శనివారం ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ త్రి నగరాల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత కలగలిపిన ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యం తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు

## గజ్వేల్ బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ

అడ్డగూడూరు, ఏప్రిల్ 04 (ప్రభాత వార్త):



గజ్వేల్లోని భారత్ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ మండల నాయకులు బాలెంల బాబుమహాజన్ శనివారం రాత్రి పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో శాంతి, ప్రజాస్వామ్య విలువలు అత్యంత ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్లో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడి తీవ్ర ఆందోళన కలిగించే ఘటనగా అభివర్ణించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమే కాకుండా, రాజకీయ సంస్కృతికి మచ్చగా నిలుస్తుందని విమర్శించారు. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ అవి హింసకు దారితీయడం అసహ్యకరమని ఆయన అన్నారు. చర్చలు, వాదనలు, ఎన్నికల ద్వారా అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రజాస్వామ్య మార్గమని, కానీ గుండాల దాడులు చేయడం ద్వారా భయాందోళనలు సృష్టించడం సరైంది కాదని తెలిపారు. ప్రత్యేకంగా మాజీ సీఎం కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా నడిచిన తెలంగాణలో, గజ్వేల్ వంటి ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. ప్రజలు శాంతి భద్రతలను కోరుకుంటున్న సమయంలో ఇలాంటి సంఘటనలు అసహనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకుని, దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అన్ని రాజకీయ పార్టీలు హింసా రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. హింస కాదు ప్రజాస్వామ్యం మా మార్గం అని ఆయన స్పష్టం చేశారు.

## మనస్థాపంతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి దామెర

ఏప్రిల్ 4,ప్రభాత వార్త

ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన పోలు రాజు తండ్రి రాములు, వ:31 సం, ముదిరాజ్, కూలి అను అతనికి కొత్త వాడకు చెందిన కొత్తపెల్లి వానితో వివాహం కాగా ముగ్గురు పిల్లల సంతానం. అయితే గత సంవత్సరం నుండి రాజు భార్య వాణి సంసారానికి రాకపోవడంతో మనస్థాపం చెంది క్షణికావేశంలో గురువారం రోజు రాజు పురుగుల మందు తాగగా వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం సుమారు 07:00 గంటల సమయం లో మృతిచెందగా సమాచారం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ దగ్గరికి వెళ్లి మృతుడి తల్లి పోలు. రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాడే మోసిన దామెర ఎస్సై కొంక అశోక్..

నడికుడ,ఏప్రిల్ 04(ప్రభత వార్త):

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో నడి కూడా మండలం కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన కుమ్మరి అన్వేష్ యొక్క భార్య కుమ్మరి నీత, (23 ) అనారోగ్యంతో చనిపోగా సమాచారం అందుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ కంఠాత్మకూర్ గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసి మంచి మనసు చాటుకున్నారు.

## మధు, రేణుక మృతదేహాలకు ప్రభుత్వ విప్ వేముల ఘన నివాళి

నకిరేకల్, కేతేపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :



నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన కాసుల మధు, కేతేపల్లి మండలం లోని బండపాలెం గ్రామానికి చెందిన మారం రేణుకలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం వేర్వేరుగా మృతదేహాలను సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీకి ఎమ్మెల్యే వేముల ఘన సన్మానం

నకిరేకల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :



నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది పూజర్ల శంభయ్యతో పాటు నూతన కమిటీ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదులు సమాజంలో న్యాయం స్థాపనలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించే విషయంలో బార్ అసోసియేషన్ సభ్యులు మరింత కృషి చేయాలని సూచించారు. నూతన కమిటీ ఐక్యంగా పనిచేసి బార్ అసోసియేషన్ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ, బ్లాక్, గ్రీన్ షర్ట్స్ కవాతు సభ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల

నకిరేకల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :



ఈ నెల 14న ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించనున్న బ్లూ, బ్లాక్, గ్రీన్ షర్ట్స్ కవాతు సభ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌లను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సామాజిక ఐక్యత, హక్కుల సాధన కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు నిర్మాణంలో అడుగడుగునా అవకతవకలు

### నాసిరకం పనులతో రోడ్డు నిర్మాణం
### బిజెపి జిల్లా అధ్యక్షులు
### నాగం వర్షిత్ రెడ్డి ఆరోపణ





**నల్గొండ టౌన్ ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలో నూతనంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణంలో అడుగడుగునా అవకతవకలు, నాసిరకం పనులతో నిర్మిస్తున్న రోడ్డును శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పర్యవేక్షణలో బిజెపి బృందం పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ.. 516+14=530 కోట్ల ప్రాజెక్టులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉండి రోడ్డు నిర్మాణంలో అవినీతి పాల్పడడం, నిబంధనలకు విరుద్ధంగా సాగుతోన్న నిర్మాణ పనులను పట్టించుకోకుండా కమిషన్లకు కక్కుర్తి పడి నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారని ఆరోపించారు. అత్యంత నాసిరంగా ఎన్ హెచ్ నిబంధనలను పాతరేస్తూ పనులు సాగుతోన్న పట్టించుకోని ప్రభుత్వం, స్థానిక మంత్రి, అధికారులు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నారు. రోడ్డు నిర్మాణం ఎక్కడా ఎర్రమట్టి కనిపించడం లేదని, ఎర్రమట్టి కాని నేలల నుంచి, చెరువుల నుండి వదులు మట్టి తెచ్చి రోడ్డు నిర్మించడంతో ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి నాసిరకంతో నిర్మించడంతో ఎక్కువ కాలం ఉండక రోడ్డు మీద ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఖచ్చితంగా గ్రావెల్( ఎర్రమట్టి) తో నిర్మాణం చేయాలనే నిబంధన ఉన్నా కాంట్రాక్టర్ పట్టించుకోకున్న అటువైపే అధికారులు కన్నెత్తి చూడడం లేదన్నారు. పూర్తిగా నల్లరేగడి, ఒండ్రుమట్టి, బంకమట్టి, చవుడు, సుద్ద మట్టితో నిర్మాణ పనులు చేపడుతున్న, ఈ మట్టితో రోడ్డు నిర్మిస్తే నాలుగు రోజులకే గుంతలు పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రోడ్డు నిర్మాణనికి వాడుతోన్న నాణ్యత లేని మట్టిని చెరువులు, కాలువలు, రిజర్వాయర్ల నుంచి కొల్లగొడుతున్నారని అన్నారు. మండలంలోని కంచనపల్లి, దోమలపల్లి, పానగల్ ఉదయ సముద్రం, బుద్ధారం, అనంతారం, సాగర్ రోడ్డులో ఉన్న చెరువుల నుంచి మట్టి దందా చేసి పర్యావరణానికి నష్టం చేసిన కాంట్రాక్ట్ సంస్థపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. దాదాపు 2 లక్షల టిప్పర్ల మట్టి మాయమని, కాంట్రాక్టర్ కొల్లగొట్టిన మట్టి విలువ 140 కోట్ల పైమాటేనని, చెరువులు, రిజర్వాయర్లను కాంట్రాక్టర్ కాంట్రా కుళ్లబొడిచారని, దాదాపు 40 నుంచి 50 పీట్ల మేర గోతులు తవ్వీ మరి మట్టిని తరలించిన వైనమని, ఇంత జరుగుతున్నా ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం పట్టించుకోవడంలేదని, చెరువుల్లో పూడిక తీసినా ఐదు ఫీట్ల వరకే తవ్వాలనే నిబంధన ఉన్న ఆ తవ్విన మట్టిని రైతులకు పొలాల్లో పోసుకోవడానికి ఉచితంగా ఇవ్వాలనే నిబంధన ఉన్నా పట్టించుకోని అన్నారు. మట్టి దందాను అడ్డుకున్న యువకులపై కేసులు నమోదు చేసి డీటీసీకి తీసుకెళ్లి మరీ వేధించిన వైనమని, పానగల్ రిజర్వాయర్ వద్ద మట్టిని తరలిస్తుండగా అడ్డుకున్న దళిత యువకులపై అక్రమ కేసులు పెట్టించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బర్త్ ఆఫ్ చేయాలని చెరువులు, రిజర్వాయర్ లో 4050 ఫీట్ల తవ్వకాల కారణంగా అనేక ప్రమాదాలని తగ్గిపోనున్న నీటి నిల్వ సామర్థం ఫలితంగా బోరు బావులు తిండి పోతాయని, ఫలితంగా అప్పులపాలై రైతుల ఆత్మహత్యలకు కారణం అయ్యే అవకాశం ఉందని, మరోవైపు చెరువు మట్టి రోడ్డు నిర్మాణానికి వాడటంతో నాణ్యత లేక నాలుగు రోజులకే రోడ్డు పాడయ్యే అవకాశం ఉందని, ఇన్ని అవకతవకలు జరుగుతుంటే మంత్రి, అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటిని ప్రశ్నించారు. నల్లగొండ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోన్న మంత్రిని బర్తరఫ్ చేయాలని, సంబంధిత అధికారులను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధగోని శ్రీనివాస్ గౌడ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, కార్పొరేటర్లు దాసరి సాయి, రామగిరి అఖిల్ రావు, వంగూరి రాఖి, జిల్లా నాయకులు ఫకీర్ మోహన్ రెడ్డి, చింతా ముత్యాలరావు, దాసోజు యాదగిరాచారి, గాలి శ్రీనివాస్, ఆవుల మధు, ఆకునూరి సత్యనారాయణ, పాలకూరి రవి, చింతా శివరామకృష్ణ, పాశం శ్రీనివాస్ రెడ్డి, మేకల అనిల్, గడ్డం శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

### - సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** గర్భిణులు, చిన్నారులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో లభించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న గౌడ్ సూచించారు. చిట్యాల మండలం వెంబావి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ కమిటీ సమావేశాన్ని శనివారం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ, బాలింత అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పప్పులు, ఉడికించిన కోడి గుడ్లు, పాలు వంటి పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. పోషకాహార లోపం లేకుండా ప్రోటీన్లు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే బాలామృతం, ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుణగంటి భిక్షపతి గౌడ్, ఆశా వర్కర్ లక్ష్మీ, అంగన్వాడీ టీచర్ సునీత, కమిటీ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి నేత దైద రవీందర్

కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త,



కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి మనమరాలు ఛార్వి జన్మదిన వేడుకలకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దైద సుందరయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు దైద రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారిని ఆశీర్వదించిన వారిలో టి పి సి సి డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి ఛత్రపతి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనరసింహ గౌడ్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామి, కట్టంగూర్ సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్, బొల్లేపల్లి గ్రామ సర్పంచ్ వల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు యర్కల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, టిఆర్ఎస్ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, చౌగోని జనార్దన్ గౌడ్, అంతటి శ్రీనివాస్, పోగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొల్లెపల్లి అంగన్వాడిలో అక్షరాభ్యాస కార్యక్రమం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**మండలంలోని బొల్లెపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ బానోత్ సీతారాం నాయక్ చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది .తదుపరి ఏ ఎల్ ఎం సి కమిటీని ఏర్పాటు చేసుకొని దాని గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కమిటీలో సర్పంచ్ వార్డ్ మెంబర్ తంగడి స్రవంతి , వివో లీడర్, కిశోర బాలికలు, ఆశ వర్కర్ ఉన్నారు. అనంతరం సర్పంచ్ సీతారాం మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో టీచర్ కల్పన గర్భిణీలకు, పిల్లలకు అందిస్తున్న సేవ లను ప్రశంసించారు .అదేవిధంగా ప్రతిఒక్కరు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని మరియు పౌష్టికాహార విలువల గురించి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు గర్భిణీలు ,ఇతరులు పాల్గొన్నారు.